జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## రాజకీయం అంటే యుద్ధభూమి..
# తాడోపేడో తేల్చుకునేందుకే వచ్చా

- తమిళనాట దుమ్మురేపిన విజయ్ పార్టీ తొలి మహానాడు
- 8 లక్షల మంది హాజరు
- తమిళగ వెట్రి కళగం తొలి సభ సూపర్ హిట్
- తమిళ స్టార్ విజయ్ పార్టీ తొలి సభ,భారీ స్పందన



విల్లుపురం,మహానాడు:
తమిళనాడు విల్లుపురం జిల్లాలోని విక్రవాండిలో తమిళగ వెట్రి కళగం మొదటి మహానాడును ఏర్పాటు చేశారు. భారీ బహిరంగసభకు 8 లక్షలకు పైగా జనం వచ్చి ఉంటారన్న ప్రచారం రాజకీయ–మీడియా వర్గాల్లో జరుగుతోంది. విజయ్ తన ప్రసంగంలో సినిమా రంగం, రాజకీయం రెండు వేరువేరు అని తేల్చిచెప్పారు. రాజకీయం అంటే యుద్ధభూమి అని తాడోపేడో తేల్చుకునేందుకే వచ్చానని చెప్పాడు. పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో మిగతా.. 2లో






● బూమెరాంగ్


# అప్పుడు అంబానీ..
# ఇప్పుడు చంద్రబాబా?

- వైఎస్ మృతిపై నాలుక మడతేస్తున్న వైసీపీ నేతలు
- గతంలో అంబానీ కారణమంటూ జగన్, విజయమ్మ, షర్మిల ఆరోపణ
- విచారణ జరపాలంటూ ఆందోళనలు
- రిలయన్స్ షాపులపై జగన్ అభిమానుల దాడులు
- ఆ తర్వాత అదే అంబానీ వియ్యంకుడు నత్వానీకి వైసీపీ రాజ్యసభసీటు
- ఇప్పుడు వైఎస్ మృతికి చంద్రబాబు కారకుడంటూ విజయసాయి కొత్త ఆరోపణ
- వాతావరణం బాగలేకనే హెలికాప్టర్ మరణమని చెప్పిన నాటి కాంగ్రెస్ సర్కారు
- షర్మిల సవాలుకు జవాబు లేక వైసీపీ అడ్డదారులు
- విజయసాయి వ్యాఖ్యలు జగన్‌ను తిట్టించడానికేనంటున్న వైసీపీ సీనియర్లు
- నత్వానీకి ఎంపి ఎలా ఇప్పించారని జగన్‌ను టీడీపీ ప్రశ్నించాలన్నదే విజయసాయి లక్ష్యమంటున్న వైసీపీ వర్గాలు
- విజయసాయిది 'నెగటివ్‌లో పాజిటివ్ పాలిటిక్స్' అంటున్న సీనియర్లు

## జగన్‌ను తిట్టించడమే విజయసాయి లక్ష్యమా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

రచ్చబండకు బయలుదేరిన నాటి ఉమ్మడి రాష్ట్ర సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదానికి గురయి.. పావురాలగుట్టలో మనిషిని సైతం గుర్తుపట్టనంత మాంసం ముద్దగా మారిన సంఘటన గుర్తుందా? ఆ హెలికాప్టర్ మృతి వెనక అంబానీ హస్తం ఉందంటూ, వైఎస్ కుటుంబం సామూహికంగా రోడ్డెక్కిన వైనం గుర్తుందా? వైఎస్‌ను చంపేశారంటూ జగనాభిమానులు ఉమ్మడి రాష్ట్రంలోని రిలయన్స్ షాపులు లూటీ చేసి, విధ్వంసం చేసిన దాష్టీకం గుర్తుందా?




గోదావరి బేసిన్‌లో అంబానీ ఆయిల్ సామ్రాజ్య విస్తరణకు వైఎస్ అడ్డు వస్తున్నందుకే, తమ తండ్రిని హెలికాప్టర్ ఘటనలో మట్టుబెటా ్టరంటూ.. జగన్ అండ్ విజయమ్మ అండ్ షర్మిల కోడై కూసిన శబ్దాలు గుర్తున్నాయా? తండ్రి మృతిపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి విచారణ జరిపించాలంటూ, సకుటుంబ సపరివార సమేతంగా గళమెత్తిన వైనం గుర్తుందా? అంటే వైఎస్ హెలికాప్టర్ మృతి వెనుక, రిలయన్స్ అధినేత అంబానీ హస్తం ఉందన్నది జగన్ సహా ఆయన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు నాడు చేసిన గత్తరన్నమాట.

మరిప్పుడు జగన్‌కు ఎడమభుజమైన ఎంపి విజయసాయిరెడ్డి.. వైఎస్ మృతికి చంద్రబాబునాయుడు కారణమంటూ, అడ్డంగా నాలుక మడ తేయడం రాజకీయ, సామాన్యవర్గాలను విస్మయపరుస్తోంది. స్వయంగా జగన్ కుటుంబం కూడా ఇప్పటిదాకా, ఇలాంటి ఆరోపణలను చంద్రబాబుపై చేయకపోవడం ఒక ఆశ్చర్యమైతే.. షర్మిల–జగన్ ఆస్తి గొడవలు రోడ్డెక్కి, మహిళలలో జగన్ ఇమేజ్ దారుణంగా డామేజీ అవుతున్న సమయంలో, వైఎస్ మృతి ఘటనను కొత్తగా చంద్ర బాబుకు ఆపాదించడం మరో ఆశ్చర్యం. దీన్నిబట్టి వైసీపీ అధినేత జగన్ దగ్గర, షర్మిలను ఎదుర్కొనేందుకు ఎలాంటి అస్త్రాలు లేవన్నది స్పష్టమవుతోంది.

అన్నాచెల్లెల రచ్చను దారిమళ్లించేందుకు, విజయసాయి ప్రయోగించిన ఈ 'డైవర్షన్ ప్రాపర్టీ స్కీము' తమకే బూమెరాంగవు తుందన్నది వైసీపేయుల ఆందోళన. అసలు జగన్‌ను తిట్టించడానికే విజయసాయిరెడ్డి, వ్యూహాత్మకంగా వైఎస్ హెలికాప్టర్ ఘటనను తెరపైకి తీసుకువచ్చారన్న అనుమానాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

వైఎస్ మృతికి అంబానీ కారణమని ఏ జగన్ అయితే, ఆనాడు ఆరోపించారో.. అదే అంబానీ వియ్యంకుడయిన పరిమళ్ నత్వానీకి, వైసీపీ రాజ్యసభ సీటు ఇవ్వడం అప్పట్లోనే విమర్శలకు గురయింది. ఇప్పుడు మళ్లీ దానిని గుర్తు చేసి, జగన్‌ను టీడీపీనేతలతో తిట్టించడమే విజయసాయి అసలు లక్ష్యమన్న ప్రచారం జరుగుతోంది.

మరి తనకు ఎంతో అనుబంధం ఉన్న వైఎస్‌ను అంతం చేసిన అదే అంబానీ కుటుంబానికి చెందిన నత్వానీకి, జగన్ ఎంపి సీటు ఇస్తుంటే.. విజయసాయిరెడ్డి ఎందుకు అడ్డుకోలేదు? రాజారెడ్డి కుటుంబ వీరవిధేయుడైన విజయసాయిరెడ్డి.. తన అభిమాన నేత



వైఎస్‌ను చంపిన కుటుంబానికి చెందిన వ్యక్తికి జగన్ ఎంపీ సీటు కట్టబెడితే, అప్పుడే ఎందుకు పార్టీ నుంచి బయటకు రాలేదన్న ప్రశ్నలు, మెడపై తల ఉన్న ఎవరి కయినారావడం సహజం. ఇవేమీ జరగలేదంటే.. విజయసాయిరెడ్డి కూడా వైఎస్ మృతికి కారణమైన అంబానీ కుటుంబానికి చెందిన నత్వానీకి, ఎంపీ సీటు ఇవ్వడాన్ని స్వాగతించినట్లే లెక్క.

ఇక తాజాగా జగన్–షర్మిల ఆస్తి వివాదాలు రోడ్డెక్కి , తన అన్న ఆడిన జగన్నాటకాన్ని షర్మిల, ప్రతిరోజూ మీడియా వేదికగా ఎండగడుతోంది. దానికి సంబంధి తనకు వైఎస్ ఏమేమి ఆస్తులు ఇచ్చారు? జగన్ నుంచి ఏమేమి ఆస్తులు రావాలన్న వివరాలను బహిరంగంగా వెల్లడిస్తుండటం, జగన్‌కు ప్రాణసంకటంగా పరిణమించింది. అయితే చెల్లి ప్రశ్నలు–సవాళ్లకు నేరుగా సమాధానం చెప్పే ధైర్యం లేని జగన్... తన పార్టీ ఎంపీ–ఎమ్మెల్యేలతో మాట్లాడి స్తుండటంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. దీన్నిబట్టి షర్మిల విసిరే సవాళు ్ల, సంధించే ప్రశ్నల్లో నిజం ఉన్నందుకే, జగన్ దగ్గర జవాబు లేదన్న విషయం అందరికీ అర్ధమయిపోయింది.

ప్రధానంగా అసలు వైఎస్ ఆస్తులతో ఎలాంటి సంబంధం లేని సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, అంబటి రాంబాబు, కల్యాణి వంటి నేతలతో షర్మిలను తిట్టించడం పార్టీ సీనియర్లకు నచ్చడం లేదు. వైఎస్ ఆస్తులతో మిగతా.. 2లో



ఇక నుంచి అధికారికంగా
## ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం

- సదర్ అంటే యాదవుల ఖదర్
- యాదవ సోదరులారా.. ధర్మం వైపు నిలబడండి
- సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:
నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిది. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం. సదర్ సమ్మేళనం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని నేను ఆనాడే చెప్పా. ఇక నుంచి ప్రతీ ఏటా మిగతా.. 2లో

- అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు
- డిసెంబర్ నుంచి అమరావతి పనులు... $5 బిలియన్లతో క్యాపిటల్ రీజియన్ అభివృద్ధి
- ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో యావియేషన్ వర్సిటీ, డాటా సెంటర్ ఏర్పాటు
- శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ రౌండ్ టేబుల్ సమావేశం



## యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా
# ఏపీలో పారిశ్రామిక పాలసీలు!

శాన్ ఫ్రాన్సిస్కో (యుఎస్ఏ), మహానాడు:
అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, యువతకు రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆరు పాలసీలను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యాన పారిశ్రామికవేత్తలతో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మీ నుంచి పెద్దఎత్తున పెట్టుబడుల కోసం నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు ఎదురుచూస్తున్నారు. మిగతా.. 2లో

## బాబును పిలిచి జగన్-షర్మిల ఎంఓయూ చేసుకున్నారా?

వృద్ధాప్యంలో తల్లిని క్షోభపెట్టే రాక్షసుడు జగన్

2003-2004లో జగన్‌కి ఆదాయం రూ.9.19 లక్షలు మాత్రమే..




- నేడు దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి అంటున్న జాతీయ మీడియా
- అయ్య ముఖ్యమంత్రి కాకముందు కొడుకు ఏ వ్యాపారం చేశారు?
- 2001 వరకు జగన్ పేరుమీద ఏ కంపెనీ లేదు.
- రూ. లక్షల కోట్లు ఎలా సంపాదించారు?
- అధికారం అడ్డుపెట్టుకొని ప్రజా సంపదను దోచుకున్నదే కాని సక్రమ సంపాదన కాదు
- విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బా రెడ్డి, కరుణాక రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలు జగన్ ముఠాలో తోడుదొంగలు కాదా?
- చంద్రబాబు తన సోదరీమణులకు తండ్రి ఆస్తిలో భాగమే కాదు తన కష్టార్జితాన్ని కూడా ఇచ్చారు
- ఆ తల్లులు జగన్ సోదరిలా అన్న అన్యాయం చేశాడని బోరున విలపించలేదు
- తిరుపతి దొడ్డాపురం వీధి సందులో అద్దె కొంప కరుణాకర్ రెడ్డిది
- అంతలో వేల కోట్లు ఎలా వచ్చాయి? దేవుడి సొమ్ము, టీడీఆర్ బాండ్ల దోపిడీతో కాదా?
- వైవీ సుబ్బారెడ్డి కుటుంబం బమిడకలొద్ది ల్యాట్ రైట్ పేరుతో బాక్సైట్ దోపిడీ చేసింది నిజం కాదా ?
- విజయసాయి రెడ్డి సూట్ కేసు కంపెనీలు పెట్టించి విశాఖలో భూములు కబ్జా నిజం కాదా?
- చంద్రబాబుపై నిందలు వేసి మీ దోపిడీ సొమ్ము పంపకంలో కుట్రలను కప్పెట్టుకునే యత్నాన్ని ప్రజలు గమనిస్తున్నారు
- ఎర్రన్నాయుడును ఉత్తరాంధ్ర ప్రజలు దేవుడిగా కొలుస్తారు.. ఒల్లు దగ్గరపెట్టుకుని మాట్లాడు..
- లేదంటే అక్కడి ప్రజలే పిచ్చికుక్కను కొట్టినట్టు కొట్టి తరిమేస్తారు
- నిప్పులు చెరిగిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

మంగళగిరి, మహానాడు:
జగన్ కుటుంబంలో మహిళల ఆవేదన రాష్ట్రం మొత్తం చూస్తోంది.. సొంత తల్లిని, చెల్లిని బజారుకు ఈడ్చి కోర్టు బోనుకు ఎక్కించి వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. తన అన్న చేతిలో మోసపోయానని మీడియా ముందుకు వచ్చి షర్మిల బోరున ఏడ్చింది. తన అన్నలాంటి దుర్మార్గుడు ఈ ప్రపంచంలో ఇంకొకరు ఉండరని ఆమె చెప్పింది. సొంత తల్లితో కంటనీరు పెట్టిస్తున్నారని చెప్పింది. ఇంకా ఎందుకు బతికి ఉంచావు దేవుడా అని విజయమ్మ అన్నట్టు షర్మిల మీడియా ముందుకు వచ్చి కన్నీరు మున్నీరు అవ్వడం మిగతా.. 2లో

# షర్మిల విషపు పాము

- అలాంటి చెల్లెలను దేశంలో ఎక్కడైనా చూశామా?
- ప్రెస్‌మీట్‌లో ఆమె కన్నీళ్లు పెట్టినా ఎవరూ నమ్మరు
- షర్మిల తీరుతో వైయస్ఆర్ ఆత్మ క్షోభిస్తుంది
- బాబు కళ్లల్లో ఆనందం కోసమే షర్మిల ఆరోపణలు
- జగన్‌కు షర్మిల రాసిన లేఖ చంద్రబాబుకు ఎలా చేరింది?
- ఆస్తి వివాదాల పరిష్కారం కోసం కుటుంబంలో చర్చలు
- కానీ షర్మిల గొంతెమ్మ కోరికలతో చర్చలు కొలిక్కి రాలేదు
- హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన వైయస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ ఎంపి వి.విజయసాయిరెడ్డి



హైదరాబాద్,మహానాడు:
శత్రువుకు మేలు చేసేందుకు సొంత అన్నను వేటాడి, వెంటాడి, కాటేసే విషపు పాము వంట షర్మిలను ఇప్పటి వరకు ఎక్కడా చూడలేదని వైయస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ ఎంపి వి.విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ఆర్ మరణానికి చంద్రబాబు కారకుడని అనేకసార్లు చెప్పిన షర్మిల, ఇప్పుడు అదే చంద్రబాబు ఎజెండా మిగతా.. 2లో



## విషపు నాగు జగన్

- జగన్‌కి ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదా?
- వైఎస్ మరణానికి బాబు కారణం అయితే, మీరు అధికారంలో ఉండి 5 ఏళ్లు గాడిదలు కాశారా?
- ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు?
- మీరు చదివింది జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని సాయి రెడ్డి ప్రమాణం చేయగలరా ?
- వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఫైర్

4లో

వంటనూనెలు కాదు..
## మంటనూనెలు

- భారీగా పెరిగిన వంటనూనెల ధరలు

హైదరాబాద్,మహానాడు:
దీపావళి పండగ ముందే తెలుగు రాష్ట్రాల్లో వంటనూనెల రేట్లు పేలిపోతున్నాయి. దీపావళి పండుగకు ముందు వంటనూనెల ధరలు అమాంతం పెరిగాయి. గత నెలలో 100గా ఉన్న లీటర్ పామాయిల్ ధర 137కి చేరగా, సోయాబీన్ 120 నుంచి 148, సన్ఫవర్ 120 నుంచి 149, ఆవ నూనె 140 నుంచి 181, వేరుశనగ నూనె 180 నుంచి 184 మేర పెరిగాయి. దేశీయంగా నూనె గింజల సాగు పెద్దగా లేకపోవడం, దిగుమతి సుంకాల పెంపుతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట వచ్చే వరకూ ధరలు దిగిరావని అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితి మరికొన్నాళ్లు కొనసాగవచ్చని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.





ఇటుకరాయి వేయని సంస్థలకు గనుల కేటాయింపు ఎందుకు?

05




ఏపీలో పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్

07

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024 ||

# జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి..

● కేంద్రాన్ని కోరిన ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా..

**న్యూఢిల్లీ,మహానాడు:**

దేశంలో జర్నలిస్టుల భద్రత రక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కోరింది. దేశంలో మీడియా సిబ్బంది అరెస్టులు తప్పుడు నిర్బంధాలు బెదిరింపు లపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్‌సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించింది.




అయితే కౌన్సిల్ చైర్‌పర్సన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజన్ ప్రకాశ్ దేశారు నుంచి ఈ విషయంలో భిన్నాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ నివేదికకు సమర్థన లభించటం గమనార్హం. ఈ నివేదిక కేంద్రానికి ప్రధానంగా మూడు ప్రతిపాదనలను చేసింది. అందులో మొదటిది.. దేశంలో జర్నలిస్టుల రక్షణ భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించటం.

అలాగే, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్‌కు మరిన్ని అధికారాలు కలిగించాలనీ, ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించటం చట్టాన్ని అమలు పరిచే సంస్థల ప్రవర్తన నిబంధనలను క్రోడీకరించాలని నివేదిక పేర్కొన్నది.

## రాజకీయం అంటే యుద్ధభూమి.. తాడోపేడో తేల్చుకునేందుకే వచ్చా

మొదటి పేజీ తరువాయి..

ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

తమిళనాడులో అధికార డీఎంకే పార్టీని ప్రతిపక్ష అన్నాడీఎంకే డీ కొట్టలేక పోతుంది. ప్రతిపక్ష పార్టీలలో రాజకీయ శూన్యత, బలమైన రాజకీయ నేతలు లేకపోవడం ఒక ప్రధాన కారణం. జయలలిత తర్వాత డీఎంకే పార్టీని ప్రతిఘటించే నేత లేకపోవడం, శశికళ జైలుపాలు అవ్వడం, అన్నాడీఎంకే రెండుగా విడిపోవడంతో బలహీనం అయినది.

ఈ క్రమంలో యూత్‌లో తిరుగులేని ఇమేజ్, తమిళప్రజల్లో ఫాలోయింగ్ ఉన్న హీరో విజయ్ తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించడంతో, డీఎంకెకు విజయ్ పార్టీనే ఏకైక ప్రత్యామ్నాయమన్న భావన కనిపిస్తోంది.

## ఇక నుంచి అధికారికంగా ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం

మొదటి పేజీ తరువాయి..

సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని.. ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా. సదర్ అంటే యాదవుల ఖదర్.సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలి. యాదవులు రాజకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు పంపించాం. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తాం.




హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారు. ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశు గ్రాసాన్ని పెంచుకునేవారు. మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం. ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడండి. ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్‌ది.

మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచబోతున్నాం.యాదవ సోదరులు అవాకాశాలను అందిపుచ్చుకోవాలి. ఆనాడు ముషీరాబాద్‌లో అంజన్ అన్నను గెలిపించి ఉంటే మీవైపు నుంచి మంత్రిగా నిలబడేవారు. అంజన్ అన్న ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండాలని అనిల్‌కు రాజ్యసభ ఇచ్చాం. శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు. అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది. యాదవ సోదరులారా.. ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఓడిద్దాం..

## యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఏపీలో పారిశ్రామిక పాలసీలు!

మొదటి పేజీ తరువాయి..

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు కియా ఒక ఉదాహరణ, రాష్ట్రంలో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం నెలకొని ఉందని చెప్పారు. ఏపీలో దేశంలోనే రెండో అతిపెద్ద తీరప్రాంతం ఉంది. త్వరలో నాలుగు కొత్త పోర్టులు రాబోతున్నాయి. కర్నూలు జిల్లాను డ్రోన్ వ్యాలీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.



ఇప్పటికే దేశంలో తయారయ్యే సెల్ ఫోన్లలో 25శాతం ఏపీలోనే తయారవుతున్నాయి. దేశవ్యాప్తంగా 50 శాతం ఏసీలు కూడా ఏపీలోనే తయారవుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం.

### డిసెంబర్ నుంచి అమరావతి రాజధాని పనులు

కృష్ణా, గుంటూరు క్యాపిటల్ రీజయన్‌లో అయిదు బిలియన్ డాలర్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టబోతున్నాం. డిసెంబర్ నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయి. గోదావరి జిల్లాల్లో ఆక్వా ఎక్స్ ఫోర్ట్స్, పెట్రో కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా రంగాలపై దృష్టిసారించాం. రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖ పట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ డేటా సెంటర్ రాబోతున్నాయి. త్వరలో టీసీఎస్ సంస్థ తమ కార్యకలాపాలను ప్రారంభించబోతోంది. రాష్ట్రాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు యువకుడైన సాయికాంత్ వర్మ నేతృత్వంలో ఈడీబీ పునరుద్ధరించాం. రాజకీయంగా జాతీయస్థాయిలో కీలకపాత్ర వహిస్తుండటం ఏపీకి కలిసి వస్తోంది.

ప్రధాని మంత్రి మోడీ 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా ఆంధ్రప్రదేశ్ వేగవంతంగా ముందుకు సాగుతోంది. అమెరికాలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఏపీకి వచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగ స్వాములు కావాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

### ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కండి: శ్రీకర్ రెడ్డి

శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఐటి మంత్రి లోకేష్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగస్వామ్యం కావాలన్న ఉద్దేశంతో కాన్సిలేట్ జనరల్ తరపున రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకుందని అన్నారు. ఈ సమావేశంలో ఇండియాస్పోరా ఫౌండర్ ఎంఆర్ రంగస్వామి, ఫాల్కన్ ఎక్స్ కో ఫౌండర్ రాజు ఇందుకూరి, గూగుల్ వైస్ ప్రెసిడెంట్ రావు సూరపనేని, ఎ5 కార్పొరేషన్ సిఇఓ వినయ్ కృత్తివెంటి, అప్లయ్డ్ మెటీరియల్స్ సిటిఓ ఓం నలమాసు, పై డాటాసెంటర్ సిఇఓ కళ్యాణ్ ముప్పనేని, గ్లోబల్ ఇండస్ట్రీ ఎనలిస్ట్స్ సిఇఓ రాంరెడ్డి, ఐటి సర్వ్ అలయెన్స్ ప్రతినిధులు హరి గక్కని, సురేషే మానుకొండ, వినోద్ బాబు ఉప్పు, వినయ్ పర్చూరి, రిఫిక్స్ ఎఐ సిఇఓ అనిరుధ్ రెడ్డి, క్లియర్ స్టోన్ వెంచర్ డైరక్టర్ విష్ మిశ్రా, టిసిఎస్ బిజినెస్ యూనిట్ హెడ్ కేశవ్ వర్మ, నడ్జ్ ఎఐ సిఇఓ సారీన్ షా, వెస్ట్ బ్రిడ్జి క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ రవి కన్నెగంటి, బాటా ప్రతినిధులు శ్రీమతి విజయ ఆసూరి, జయరామ్ కోమటి, సిలికానాంధ్ర ప్రెసిడెంట్ ఆనంద్ కూచిభొట్ల, కార్యదర్శి రాజు చామర్తి, హాస్ బిజినెస్ స్కూల్ డైరక్టర్ ప్రొఫెసర్ సోలోమన్ డార్విన్, సోలిక్స్ టెక్నాలజీస్ సిఇఓ సాయి గుండవల్లి, ఐసెరా కో ఫౌండర్, ముద్దు సుధాకర్, టాల్ హాస్పటల్స్ సిఇఓ కిషోర్ గాదిరాజు, ఎపి ప్రతినిధి బృందంసభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు అంబానీ.. ఇప్పుడు చంద్రబాబా?

మొదటి పేజీ తరువాయి..

సంబంధం లేని వారితో మాట్లాడించడం వల్ల.. షర్మిల ప్రశ్నలు–ఆరోపణలకు జగన్–భారతీ దగ్గర సమాధానం లేకనే, వారితో షర్మిలపై వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నారన్న సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాగా తాజాగా ఈ ఎపిసోడ్‌లో తొలిసారి మాట్లాడిన ఎంపి విజయసాయిరెడ్డి.. దివంగత వైఎస్ కుమార్తె షర్మిలను పాముతో పోల్చడాన్ని, వైఎస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. "వైఎస్




దయతో బ్యాంకు డైరక్టర్, టీటీడీ బోర్డులో పదవి పొందిన ఒక సాధారణ ఆడిటర్ ఈ స్థాయికి రావడానికి కారణం వైఎస్ ద యనే. అలాంటి వ్యక్తి వైఎస్ ఎంతగానో ప్రేమించే షర్మిల పాపను పాముతో పోల్చడం దారుణం. అంటే రేపు విజయసాయిరెడ్డి తనకు ఎంపీ సీటు ఇచ్చిన జగన్‌పైనయినా ఇలాంటి మాటలే మాట్లాడతారని అర్థమవుతుంది" అని వైఎస్‌కు సన్నిహితుడైన, ఓ కేంద్రమాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

విజయసాయిరెడ్డి దివంగత వైఎస్ మృతికి, చంద్రబాబు కారణమన్న కొత్త ఆరోపణలను తెరపైకి తీసుకురావడంపై.. వివిధ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. గతంలో చంద్రబాబు






ఇంట్లో వెంకటేశ్వరస్వామి పింక్ డైమండ్ ఉందని ఆరోపించి.. ఎన్నికల్లో లబ్ధిపొందినట్లే, ఇప్పుడు వైఎస్ మృతికి చంద్రబాబు కారణమన్న కొత్త కోణాన్ని వ్యూహాత్మకంగా చర్చకు తీసుకువస్తున్నట్లు కనిపిస్తోంది. కానీ ఆ వ్యూహం బూమెరాంగవుతుందని, ఇప్పుడు వైఎస్‌ను గుర్తు చేసుకుని, ఆవేశపడేవారెవరూ లేరని వైసీపీ వర్గాలే చెబుతున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు వెంకన్నకు పింక్‌డైమండ్ లేదని ఈఓ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అప్పటికే టీడీపీకి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అది వేరే విషయం.

ఇప్పుడు వైఎస్ హెలికాప్టర్ మరణాన్ని మళ్లీ తెరపైకి తీసుకు రావడం వెనుక.. టీడీపీతో జగన్‌ను తిట్టించాలన్న తెలివైన అజెండా ఉందన్న ఆసక్తికరమైన చర్చ వైసీపీ వర్గాల్లో జరుగుతోంది. ఇది విజయసాయి చాలా తెలివిగా ఆడుతున్న 'నెగటివ్‌లో పాజిటివ్ పాలిటిక్స్' అని ఓ మాజీ మంత్రి విశ్లేషించారు.

'పెద్దాయన మృతి వెనుక అంబానీ ఉన్నారని స్వయంగా జగన్, విజయమ్మ, షర్మిలమ్మ ఆరోపించిన విషయం అందరికీ తె లుసు. ఆరోజు రిలయన్స్ షాపులు ధ్వంసం చేస్తే కేసులు పెట్టిన సంగ తీ తెలుసు. ఆ తర్వాత ముకేష్ అంబానీ వియ్యంకుడు నత్వానీకి, మా పార్టీనే రాజ్యసభ సీటు ఇచ్చిందనీ తెలుసు. ఇవన్నీ ఇప్పుడు తన మాటలకు టీడీపీ వాళ్లు కౌంటర్‌గా మాట్లాడి, జగన్‌ను తిట్టించాలన్నదే విజయసాయిరెడ్డి ఆలోచనగా కనిపిస్తుంది. అంటే జగన్‌ను టీడీపీతో తిట్టించడానికే ఆయన, వైఎస్ మృతి వ్యవహారం తెరపైకి తీసుకువచ్చినట్లు అర్థమవుతుంది" అని వైసీపీ సీనియర్ నాయకుడు ఒకరు, ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు.

"అంటే వైఎస్ మృతికి కారణమైన అంబానీ కుటుంబానికి జగన్ రాజ్యసభ సీటు ఎలా ఇచ్చారు? వైఎస్ మృతి వెనుక చంద్రబాబు నాయుడు హస్తం ఉందని అప్పుడు ఇదే జగన్ ఎందుకు ఆరోపించలేదు? నిజంగా అంబానీ, చంద్రబాబు హస్తం ఉండి ఉంటే ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్, దానిపై సీబీఐ విచారణ చేయాలని ఎందుకు లేఖ రాయలేదు? తన శైలిలో రాష్ట్రంలో రిలయన్స్ ఆస్తులపై ఎందుకు ఉక్కుపాదం మోపలేదు? అని టీడీపీ నేతలు, జగన్‌ను ప్రశ్నించాలన్నదే విజయసాయి తాజా ఆరోపణ వ్యూహమ"ని వైసీపీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

సజ్జలకు ప్రాధాన్యం ఇచ్చి, తనను రాజ్యసభ నాయకత్వ పదవి నుంచి కూడా తప్పించిన జగన్‌పై అసంతృప్తితో ఉన్న విజయ సాయరెడ్డి.. తెలివిగా జగన్‌ను తిట్టించేపనిలో ఉన్నారని వైసీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి.

# బాబును పిలిచి జగన్-షర్మిల ఎంఓయూ చేసుకున్నారా?

మొదటి పేజీ తరువాయి..

బాధాకరం. తన తల్లిని వృద్ధాప్యంలో క్షోభపెడుతూ జగన్ రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, కరుణాకర్ రెడ్డిలు.. తాడేపల్లి కొంపకు ఊడిగం చేసే తోడుదొంగల ముఠా. తాడేపల్లి కొంప నుండి ఎటువంటి ఆదేశాలు వస్తే వాటిని తోక ఊపుకుంటూ చేస్తుంటారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి వచ్చే స్క్రిప్ట్ ను నిబద్ధతతో మీడియా ముందుకు వచ్చి చదవడమే వీరికి తెలిసిందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ దుమ్మెత్తిపోశారు. ఈ మేరకు ఆయన స్థానిక టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు.

చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మ అని.. చంద్రబాబు ఆడినట్లు షర్మిల ఆడుతుందని .. వైసీపీ నేతలు అంటున్నారు.. ఏది జరిగినా చంద్రబాబునే విమర్శిస్తున్నారు... నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు... మీడియా ముందుకు వచ్చి పిచ్చిగా వాగుతున్నారు. ఈ పిచ్చి వాగుడు వాగే విజయసాయిరెడ్డి, కరుణాకరెడ్డిలను సూటి ప్రశ్న అడుగుతున్నా.... 2019 లో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక షర్మిలకు తన అన్న జగన్ రెడ్డికి ఒక ఒప్పందం కుదిరిందని.. దానికి జగన్ రెడ్డి కట్టుబడి ఉండకుంటా తిరిగి తనపై తన తల్లిపై కేసుపెట్టారని షర్మిల మీడియా ముందుకు వచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి, షర్మిల రెడ్డిలు ఎంఓయూ చేసుకునే ముందు చంద్రబాబును పిలిచి ఏమైనా ఒప్పందం చేసుకున్నారా? చంద్రబాబును మధ్యవర్తిత్వం పెట్టి ఏమైనా ఎంఓయూ చేసుకున్నారా? వారి ఒప్పందాలకు చంద్రబాబుకు ఏంటి సబంధం? చంద్రబాబు మీద పడి ఎందుకు ఏడుస్తున్నారు? సిగ్గులేకుండా? జగన్ రెడ్డి చేత కోర్టులో చంద్రబాబు ఏమైనా పిటీషన్ వేయించారా? ఆయన తల్లి, చెల్లిపై పిటీషన్ వేయమని జగన్ కు ఏమైనా చెప్పారా? ప్రపంచంలో ఉండే జనం ఏమైనా గొర్రెలు అనుకున్నారా? మీరు ఏది చెబితే అది నమ్మడానికి? విజయసాయిరెడ్డి, కరుణాకర్ రెడ్డిలు కొద్దిగైనా బుద్ధి జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు. రచ్చ చేసుకుని తల్లి, చెల్లిని కోర్టుకు లాగింది మీ నాయకుడే కదా? అని కొమ్మారెడ్డి ప్రశ్నించారు.

ప్రతీ ఇంట్లో ఉండే గొడవలే అంటూ ఒకవైపు జగన్ రెడ్డి అంటుంటే.... చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి చూస్తున్నారని ఆయనే అంటుంటే.... తానే తన చెల్లిని, తన తల్లిని కోర్టుకు ఈడ్చానని జగన్ రెడ్డి ఒప్పుకుంటుంటే.. మీరు సిగ్గులేకుండా చంద్రబాబు గురించి మాట్లాడుతారా? వెళ్లి మీ నాయకుడు జగన్ రెడ్డిని అడగండి... లేదా.. అక్కడ ఉండే జీతగాడు స్క్రిప్టులు రాయించే వ్యక్తిని అడగండి.. మతిలేకుండా మాట్లకండి. మీరు తప్పుడు పనులు చేస్తూ.. సిగ్గులేకుండా కవర్ చేసేందుకు యత్నిస్తారా? అని మండిపడ్డారు.

ఎవరైనా తల్లిని, చెల్లిని కోర్టులకు ఈడుస్తారా? తిరుపతి దొడ్డాపురం వీధిలో ఒక చిన్న ఇంట్లో అద్దెకుండే చరిత్ర కరుణాకర్ రెడ్డిది. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కాత్రగడ్డ సాయి అనే వ్యక్తికి చెందిన జిరాక్స్ షాప్ లో చిన్న పాట్నర్ మాత్రమే నువ్వు.. టీడీఆర్ బాండ్లస్కామ్, స్వామివారి సొమ్ములు కొట్టేసి వేలకోట్లు కూడబెట్టింది వాస్తవం కాదా? మరి ఇన్ని కోట్లు ఎలా సంపాదించారు ? ఒక కుటుంబాన్ని చూస్తే ఒక పండుగ గుర్తుకు రావాలి. అటువంటి కుటుంబం చంద్రబాబు కుటుంబం. సంక్రాంతి వస్తే అందరూ చంద్రబాబు ఇంట్లోనే ఉంటారు.. ఆయన తన తండ్రి ఇచ్చిన ఆస్తులనే కాకుండా తన కష్టార్జితాన్ని కూడా చెల్లెల్లకు ఇచ్చారు. తన అన్న జగన్ అన్యాయం చేశాడని షర్మిల ఏడ్చినట్లు.. తన అన్న చంద్రబాబు తమకు అన్యాయం చేశాడని ఏనాడు తన చెల్లెళ్లు బోరున విలపించలేదు. తల్లిని, చెల్లిని రోడ్డుమీదకు ఈడ్చిన వ్యక్తిని అసలు మనిషి అంటారా? మళ్లీ చంద్రబాబుతో పోల్చడానికి సిగ్గుండాలి మీకు.. అని కొమ్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ రెడ్డి అత్యంత కరుణామయుడు, దయామయుడని తోక పత్రికలో పిచ్చి రాతలు రాస్తున్నారు. చెమటోడ్చి, తన మేధస్సుతో తాను సంపాదించిన సొమ్మును షర్మిల ఎలా అడుగుందని బ్లూ మీడియాలో రోత రాతలు రాస్తున్నారు. ఏ కష్టం చేసి జగన్ రెడ్డి ఇన్ని లక్షలు కోట్లు సంపాదించారు అసలు? 2003 –2004 లో జగన్ రెడ్డి డిక్లర్ చేసిన ఆదాయం 9 లక్షల 19 వేలు మాత్రమే. నేడు దేశంలో అత్యంత ధనిక ముఖ్యంత్రి జగన్ రెడ్డి అని జాతీయ మీడియా చెప్పకనే చెప్పింది. 2024 లో జగన్ రెడ్డి డిక్లర్ చేసిన ఆస్తులే దాదాపు రూ. 800 కోట్లు. తండ్రి ముఖ్యమంత్రి కాకముందు జగన్ రెడ్డి ఏ వ్యాపారం చేశారు? 2001 వరకు జగన్ రెడ్డి పేరుమీద ఏ కంపెనీ లేదు. 2001లో దివాళాదీసిన సాండూర్ పవర్ కంపెనీని కర్నాటకలో ఉన్న వ్యక్తిదగ్గర నుండి జగన్ పేరుమీదకు బదలాయించారు.

1972లో పుట్టిన జగన్ 29 సంవత్సరాలు వచ్చే వరకు పనిపాటలేకుండా గాలికితిరిగేవారు. ఇది స్వయంగా ఆయన తండ్రే చెప్పాడు. చదువుకోసం అమెరికాకు పంపిస్తే పారిపోయివచ్చాడని, తన తండ్రి ముఖ్యమంత్రి అయ్యాక పెట్టుబడిదారులను బ్లాక్ మెయిల్ చేసి క్విట్ ప్రోకో ద్వారా కోట్లను దోచుకున్నారు. న్యాయస్థానాలను కూడా తప్పుదోవ పట్టించి మొట్టెకాయలు వేయించుకున్న వ్యక్తి జగన్ రెడ్డి. అసలు జగన్ రెడ్డి డిగ్రీ కూడా పూర్తి చేశారంటే డౌటే. అధికారం అడ్డం పెట్టుకుని వ్యాపార సామ్రాజ్యం నిలబెట్టుకుని ప్రజల సొమ్ములు దోచుకోవడం మాత్రమే జగన్ కు తెలుసు. చంద్రబాబు అధికారం అడ్డం పెట్టుకుని ఏనాడు వ్యాపారం చేయలేదు. హెరిటేజ్ సంస్థను ఆయన అధికారంలో లేనప్పుడు పెట్టారు. భువనేశ్వరి, బ్రాహ్మణీలు 30 సంవత్సరాలకు పైగా కష్టబడి తమ మేధస్సుతో బిజినెస్ ను పెంచుకున్నారని పట్టాభిరామ్ అన్నారు.

క్విట్ ప్రోకోతో సొమ్ములు కాజేయడంలో సూత్రధారి విజయసాయిరెడ్డి. జగన్ రెడ్డితో సూట్ కేస్ కంపెనీలు, సెల్ కంపెనీలు పెట్టించిందే విజయసాయిరెడ్డే. కూతరు పేరుతో వేల కోట్ల భూములు కబ్జా చేసి.. ఎన్నో కేసుల్లో ఏ2 నిందితునిగా ఉన్న వ్యక్తి.. ఆఖరికి నీచంగా ఒక గిరిజన కుటుంబంలో చిచ్చు పెట్టిన వ్యక్తి.. డీఎన్ఏ టెస్ట్ అంటే పారిపోయిన వ్యక్తి ఈ విజయసాయిరెడ్డి. సిగ్గులేకుండా నేడు ఫ్యామిలీల గురించి మాట్లాడుతున్నారు. రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక రిలయన్స్ హస్తం ఉందన్నారు నాడు. రిలయన్స్ స్టోర్‌లను తగలబెట్టించి విధ్వంసానికి తెరతీశారు. మళ్లీ అదే రిలయన్స్ సంస్థకు చెందిన పర్మిల్ నత్వానికి వైసీపీ తరఫున రాజ్యసభ సీటు ఇచ్చారు. నేడు రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక షర్మిల హస్తం ఉందని కారుకూతలు కూస్తున్నారు. ఆధారాలు లేకుండా నోటికి ఏది వస్తే అది వాగడం, నోరుపారేసుకోవడం తప్పా వైసీపీ నేతలకు చేతనైంది ఏమైనా ఉందా? పింక్ డైమండ్ అన్నారు.. పింక్ డైమండ్ ఏమైంది విజయసాయిరెడ్డి? నువ్వు మాట్లాడే మాటలకు ఏమైనా అర్థం, విలువ ఉందా?

బమిడకలొద్ది వద్ద ల్యాటరైట్, బాక్సైట్ తో పాటు టీటీడీ టికెట్లు అమ్ముకుని దోచుకున్న చరిత్ర సుబ్బారెడ్డిది.. స్వామి వారి ప్రసాదాన్ని కూడా కలుషితం చేసిన ద్రోహులు మీరు .. అసలు ఏ అర్హత ఉందని మీరు చంద్రబాబు కుటుంబం గురించి మాట్లాడుతున్నారు? నీచమైన జగన్ నాయకత్వంలో పనిచేయడానికి మీకు సిగ్గుండాలి.. తాడేపల్లి కొంపనుండి పంపించిన స్క్రిప్ట్ లు అండర్ లైన్ చేసుకుని చదవడమే మీకు తెలుసు. మీరు దోచుకున్నవి అన్ని ఒక్కొక్కటి బయటకు వస్తాయి. ఈ అసంబద్ధ ప్రేలాపనలు, ఈ పిచ్చి మాటలు ఇక కట్టిబెట్టాలి.. సొంత తల్లిని, చెల్లిని రోడ్డుమీదకు ఈడ్చి క్షోభపెడుతున్నందుకు మీ మొఖాన జనం ఉమ్మి వేస్తున్నారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.

ఇంకోసారి చంద్రబాబు కుటుంబం గురించి నోరు జారితే సహించేది లేదు. ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకుని ఎర్రన్నాయుడు గురించి నోరుజారుతున్నావ్ విజయసాయిరెడ్డి.. ఇక ఒక్క మాట నువ్వు నోరు జారినా ఖబడ్దార్ .. ఎర్రన్నాయుడును ఉత్తరాంధ్ర ప్రజలు దేవుడిగా కొలుస్తారు.. ఒల్లు దగ్గరపెట్టుకుని మాట్లాడు.. లేదంటే అక్కడి ప్రజలే నిన్ను పిచ్చికుక్కను కొట్టినట్టు కొట్టి తరిమేస్తారని" పట్టాభి రామ్ హెచ్చరించారు.

# షర్మిల విషపు పాము

మొదటి పేజీ తరువాయి..

అమలు చేస్తున్నారని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్, ప్రజలకు ఏం చేస్తాడని షర్మిల ప్రశ్నించడం తగదని ఆయన మండిపడ్డారు. తల్లి, చెల్లిని జగన్ మోసం చేశాడంటూ అదే పనిగా ప్రచారం చేయాలని షర్మిలకు చంద్రబాబు బ్రాండింగ్ ఇచ్చాడని, ఆ అజెండానే అమలు చేస్తూ, ఆయన్ను నెత్తిన పెట్టుకుని తిరుగుతున్నారని ఆక్షేపించారు.

వైయస్సార్ దుర్మార్గమైన చావు చస్తారన్న చంద్రబాబు ప్రకటన తర్వాత, నాలుగైదు రోజుల్లోనే ఆయన చనిపోయారని.. అలాంటి వ్యక్తితో కలసి పని చేయడం, చేతులు కలపడం, పసుపు చీర కట్టుకుని ఆయన మెప్పు పొందడం అత్యంత దారుణమని, ఇంతటి అమానవీయ ప్రవర్తన ఎక్కడైనా ఉంటుందా? అని విజయసాయిరెడ్డి ఆక్షేపించారు.

రాజారెడ్డి నాటి నుంచి తనకు వైయస్ కుటుంబంతో అనుబంధం ఉందన్న విజయసాయిరెడ్డి.. ఇప్పుడు తాను, వైవీ సుబ్బారెడ్డి జగన్ మోచేతి నీళ్లు తాగుతున్నామని షర్మిల మాట్లాడడం బాధాకరమని ఆవేదన చెందారు. తన అన్నపై అన్యాయంగా కేసు పెట్టి, బెయిల్ కూడా రాకుండా చేసి, 16 నెలలు జైల్లో పెట్టి హింసించిన కాంగ్రెస్‌కు రాష్ట్ర అధ్యక్షురాలుగా పని చేస్తూ, షర్మిల ఎవరి కోసం కన్నీళ్లు పెట్టుకున్నారని నిలదీశారు. ఆ కన్నీళ్లకు విలువ లేదన్న ఆయన, ఇప్పుడు షర్మిల ప్రవర్తనతో వైయస్సార్‌గారి ఆత్మ కూడా క్షోభిస్తుందని చెప్పారు. అసలు షర్మిల తన అన్న జగన్‌కు రాసిన లేఖ చంద్రబాబుకు ఎలా చేరిందని సూటిగా ప్రశ్నించిన విజయసాయిరెడ్డి, అది ఇద్దరూ కుమ్మక్కు కావడం వల్లనే కాదా? అని నిలదీశారు. తండ్రి మరణం తర్వాత 10 ఏళ్లకు జగన్, తన చెల్లిపై ప్రేమతో స్వార్జిత ఆస్తిలో 40 శాతం ఇస్తూ జగన్ 2019, ఆగస్టులో ఎంఓయూ చేస్తే.. అయిదేళ్ల తర్వాత చంద్రబాబు డైరెక్షన్ మేరకు కుట్రపూరితంగా, ఆ షేర్లు బదిలీ చేసుకుని, జగన్ బెయిల్ రద్దు చేయించాలని చూశారని విజయసాయిరెడ్డి తెలిపారు.

ఈడీ అటాచ్ చేసిన ఆస్తులపై హైకోర్టు కూడా స్టేటస్‌కో ఇచ్చిన నేపథ్యంలో, ఆ ఆస్తులకు సంబంధించిన షేర్లను బదిలీ చేస్తే, అది కోర్టు ధిక్కారం అవుతుందన్న ఇద్దరు రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జిల ఒపీనియన్ మేరకు, కేసులు తేలిన తర్వాత ఆ షేర్లు షర్మిలకు బదలాయించేలా ఎంఓయూలో కండిషన్ పెట్టారని చెప్పారు. అయితే ఆ షేర్ సర్టిఫికెట్స్ మిస్ అయ్యాయంటూ, జగన్ సంతకాలు కూడా లేకుండా, ఎవరికీ తెలియకుండా, గిఫ్ట్ డీడ్స్ కూడా లేకుండా, దొంగ సంతకాలతో షర్మిల ఆ షేర్స్ బదిలీ చేసుకునే ప్రయత్నం చేశారని వెల్లడించారు.

కేసులు తేలక ముందే షేర్ల బదిలీ జరిగితే, జగన్ బెయిల్ రద్దయ్యే ప్రమాదం ఉందన్న విషయం తెలిసినా, షర్మిల ఆ పని చేశారంటే, జగన్ తిరిగి సీఎం కాకూడదన్న లక్ష్యంతోనే, చంద్రబాబుతో కలిసి కుట్ర చేసినట్లు తేలిందని చెప్పారు.

### ఇవీ కూతురుకు వైయస్ ఇచ్చిన ఆస్తులు:

వైయస్సార్ బ్రతికి ఉన్నప్పుడే ఆస్తులు పంచారని, ఆ మేరకు షర్మిలకు ఈ ఆస్తులు దక్కాయంటూ, ఆ వివరాలు వెల్లడించారు.

విజయలక్ష్మి మినరల్స్, కోడూర్ మిల్స్, కోడూరు ఆఫీస్ ప్రాపర్టీ, బెరైటీస్ మినరల్స్ స్టాక్స్, సరస్వతి పవర్ 22.5 మెగావాట్స్, ఎస్ఆర్ఎస్ హైడ్రో 10 మెగావాట్ల ప్రాజెక్టు, ఇడుపులపాయలో 51 ఎకరాలు, సెట్టుగుంట ల్యాండ్స్ 79 ఎకరాలు, పులివెందులలో 7.6 ఎకరాలు, హైదరాబాద్. బంజరాహిల్స్. రోడ్ నెం.2లో 280 గజాల ఇల్లు, విజయవాడలో రాజ్, యువరాజ్ థియేటర్లు.

### అప్పులను ఏనాడైనా షర్మిల పంచుకున్నారా?

ఇవన్నీ షర్మిలకు దక్కినా.. జగన్ తన స్వార్జితంలో 40 శాతం రాసిచ్చిన విషయాన్ని మరోసారి ప్రస్తావించిన విజయసాయిరెడ్డి.. జగన్ తన వాటాగా వచ్చిన ఆస్తులను, వ్యాపారాలను దక్షతతో అభివృద్ధి చేశారని చెప్పారు.

భారతి సిమెంట్స్ కోసం రూ.1400 కోట్ల రుణం తీసుకుని, ఆ తర్వాత తీర్చేశారని, తొలి కొన్నేళ్లలో సాక్షి మీడియాలో ఏటా రూ.20 కోట్ల నష్టం వచ్చిందన ఆయన, ఆ నష్టాలు, అప్పులను ఏనాడైనా షర్మిల పంచుకున్నారా? అని ప్రశ్నించారు.

### అన్నకు ద్రోహం చేసిన సోదరి

పెళ్లైన 25ఏళ్ల తర్వాత, తండ్రి చనిపోయాక 10 ఏళ్లకు చెల్లికి తన స్వార్జితంలో 40 శాతం వాటా రాసివ్వడమే కాకుండా, గత 10 ఏళ్లలో రూ.200 కోట్లు ఆమెకు ఇవ్వడం దేశంలో ఎక్కడైనా చూశామా? ఇంతవరకు ఆ పని ఎవరైనా చేశారా? అని విజయ సాయిరెడ్డి ప్రస్తావించారు. అన్నకు ద్రోహం చేసిన సోదరిగా షర్మిల చరిత్రలో మిగిలిపోతుందన్నారు. జగన్ అతి మంచితనం వల్లనే షర్మిలకు, స్వార్జిత ఆస్తిలో వాటాలు ఇచ్చి ఈ అనర్థాలును కొని తెచ్చుకున్నారనేది నిర్వివాద అంశమని స్పష్టం చేశారు.

### షర్మిల వల్లే చర్చలు కొలిక్కి రాలేదు

ఈ తగాదా పరిష్కారం కోసం చర్చలు జరిగాయన్న ఆయన, షర్మిల గొంతెమ్మ కోరికల వల్లనే అవి కొలిక్కి రాలేదని చెప్పారు. తాను చెప్పేది వాస్తవమని, ఈ విషయాలన్నీ షర్మిలకు కూడా తెలుసని చెప్పారు. 'సరస్వతి పవర్‌కు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం చంద్రబాబును కలిస్తే.. జగన్‌ను ఈ రకంగా ఇబ్బంది పెడితేనే తాను ఆ పని చేస్తానని చంద్రబాబు చెప్పారని'.. షర్మిల స్వయంగా ఆ చర్చల సందర్భంగా తెలిపారని విజయసాయిరెడ్డి వెల్లడించారు.

వీటన్నింటి నేపథ్యంలో చంద్రబాబు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. మళ్లీ అరెస్ట్ చేసినా భయపడేది లేదని ఆయన తేల్చి చెప్పారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
03
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024

## మహారాష్ట్రలో మంత్రి సీతక్క



**నాసిక్,మహానాడు:** ఉత్తర మహారాష్ట్ర సీనియర్ అబ్జర్వర్‌గా నియమితులైన మంత్రి సీతక్క నాసిక్‌కు చేరుకున్న నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, స్థానిక నాయకులు మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికారు. నాసిక్ జిల్లాలో ఎన్నికల సరళిని, పార్టీ ప్రచార శైలిని మంత్రి సీతక్క సమీక్షించారు. ఎన్నికల్లో గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పలువురు కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొంటారు. రెండు మూడు రోజులపాటు ఉత్తర మహారాష్ట్ర జిల్లాల్లోనే ఉండి... స్థానిక నాయకులను సమన్వయం చేయడంతో పాటు పార్టీ ఎన్నికల తీరును, అభ్యర్థుల ప్రచారాన్ని పర్యవేక్షించనున్నారు

## అసలు కంప్లైంట్ ఇచ్చింది ఎవరు?

- జన్వాడ ఫార్మ్ హౌస్ ఎక్కడ ఉంది?
- రాజ్ పాకాల ఇల్లు ఎక్కడ ఉంది?
- కేటీఆర్ బావమరిది కాబట్టి బద్నాం
- వ్యక్తిగత కక్షలు రాజకీయాల్లో చూస్తున్నాం
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్,మహానాడు:**

రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. రాజ్ పాకాల స్వంత ఇల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేసుకున్నారు.కేటీఆర్ ప్రభుత్వంపై ఉధృతంగా ముందుకు వెళ్తున్నారు. టార్గెట్ చేసి రచ్చ చేస్తున్నారు. అసలు కంప్లైంట్ ఇచ్చింది ఎవరు?

వాళ్ళు ఇచ్చిన రిపోర్ట్‌లో నాలుగు బాటిల్స్ ఎక్కువ ఉన్నాయి. అబ్కారీ, పోలీసులు పంచనామా చేసి నాలుగు బాటిల్స్ ఉన్నాయని చెప్పారు. వ్యక్తిని, వ్యక్తి కుటుంబాన్ని టార్గెట్ చేయడం రాజకీయాల్లో పద్ధతి కాదు. జన్వాడ ఫార్మ్ హౌస్ ఎక్కడ ఉంది? రాజ్ పాకాల ఇల్లు ఎక్కడ ఉంది?గేటెడ్ కమ్యూనిటీలో చాలామంది ఉంటారు.



కుట్రచేయాలనే పోలీసులు సోదాలు అంటున్నారు. కేటీఆర్ బావమరిది కాబట్టి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయి. వ్యక్తిగత కక్షలు రాజకీయాల్లో చూస్తున్నాం. రాజకీయ పార్టీపైన, కుటుంబం పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా రాజ్ పాకాల ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం పోలీసులు చేశారు. దీని వెనుక బలమైన కుట్రకోణం ఉంది. రాష్ట్రంలో సమస్యలపై దృష్టి పెట్టండి. ఫార్మ్ హౌస్ కు -ఇంటికి సంబంధం ఏంటి? ప్రభుత్వం కుట్ర చేస్తోంది.

### రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర: వేముల ప్రశాంత్ రెడ్డి

కేటీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర చేస్తున్నారు. కేటీఆర్ బావమరిది స్వంతంగా ఫార్మ్ హౌస్ కట్టుకుని గృహ ప్రవేశం చేశారు.జన్వాడలో ఏం దొరకలేదు. గచ్చిబౌలిలో రాజ్ పాకాల ఇంట్లో సెర్చ్ చేస్తున్నారు. కేటీఆర్ పైన కక్ష తీర్చుకునేందుకు కుటుంబ సభ్యులను బలి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లోకి లాయర్లను పంపించాలి. పోలీసులు రాజ్ పాకాల ఇంట్లోకి వెళ్లి ఏదో ఒకటి పెట్టి కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు మానిటరింగ్ చేస్తున్నట్లు మాకు సమాచారం ఉంది.

### తెలంగాణలో ఎవరూ శుభకార్యం చేసుకోవద్దా: సబితా ఇంద్రారెడ్డి

కేటీఆర్ పైన ప్రభుత్వం కక్షపూరితంగా ఉంది. పోలీసు కుటుంబాలు రోడ్డు ఎక్కితే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించలేదు. రాజ్ పాకాల విషయంలో బండి సంజయ్ వీడియో రిలీజ్ చేశారు.సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎట్లా చేస్తారు? ప్రభుత్వం కుట్ర చేయాలని ప్రయత్నం చేస్తోంది. తెలంగాణలో పండుగలు వచ్చినప్పుడు దావత్ లు చేసుకోవడం కామన్.

### కుట్ర చేయడం సరికాదు: వి శ్రీనివాస్ గౌడ్

తెలంగాణలో శుభకార్యం జరిగితే ప్రతి ఇంట్లో మందు పార్టీ ఇస్తారు. తెలంగాణలో కక్షపూరిత రాజకీయాల లేవు. తెలంగాణలో కొత్త రాజకీయ సంస్కృతిని తీసుకురాకండి. లేనిపోని ఆధారాలను సృష్టించి నా తమ్ముడిని అరెస్ట్ చేశారు.

# గురుకుల పాఠశాలలకు రెంట్ ఇవ్వలేని దౌర్భాగ్యం

- మూసీకి రిటైనింగ్ వాల్ కట్టి కృష్ణా, గోదావరి, అనంతగిరిలో పుట్టించి నీరు తీసుకువస్తారా?
- రైతు బంధు రాబందుల పాలైంది
- దళిత బంధు ఉన్నదా? ఊడిందా?
- రేవంత్ రెడ్డి పది నెలల కాలంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలింది
- మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదు
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- జన్వాడ రేవ్ పార్టీ నిజమో కాదో దర్యాప్తు చేయాలి
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పది నెలలవుతోంది. పూర్తిగా పాలన గాడి తప్పింది ఆర్థిక వ్యవస్థ గందరగోళంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర లక్ష్య సాధన అంశాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి అనేక ప్రగల్బాలు పలికి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు.

10 నెలల కాంగ్రెస్ 10ఏళ్ల బీఆరెస్ పాలన దొందు దొందే రెండు పార్టీల పాలన ఒక్కటే. గురుకుల పాఠశాలలకు రెంట్ ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉంది. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి ఉందన్నారు. రూ. 5, రూ. 10 లక్షల కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించలేని, వీధి లైట్లు సరిచేసే కార్మికులకు జీతాలు ఇవ్వలేని, కొత్త వీధిలైట్లను నిధులివ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.

రూ.2500 మహిళలకు హామీ రాలేదు. పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇవ్వలేదు. కాలేజీ విద్యార్థులకు స్కూటీలు సంస్థలకు ఆర్డర్ ఇవ్వలేదు. వితంతు, విద్యార్థులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ పెంచలేదు. విద్యార్థులకు ఇస్తున్న రూ. 5 లక్షల భరోసా కార్డు, యువతకు నిరుద్యోగ భృతి సీఎం ఆలోచన చేయలేదు.

రైతు బంధు రాబందుల పాలైంది. కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేలు కౌలుకే ఇచ్చారని విమర్శించారు. విద్యార్థుల మెస్ చార్జీల పెంపుపై అతీగతీ లేదు. దళిత బంధు ఉన్నదా? ఊడిందా? తెలీదు.. బీసీ బంధు ఎవ్వరూ ఎత్తుకెళ్లారో తెలియదు. ఏ ఒక్క హామీ కూడా ఈ ప్రభుత్వం అమలు చేసే పరిస్థితి లేదు. ఇవన్నీ వదిలేసి మూసీ ప్రక్షాళనకు లక్షా యాభై వేట్ల కోట్లని ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు.

ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు.. ఈ పది నెలల్లో అసలు ఎంత? వడ్డీ ఎంత చెల్లించారో చెప్పాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నూతన అప్పులెంత? బీఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయా? ఊడబీకారా? ఎన్ని పథకాలున్నాయి? ఎన్ని రద్దు చేశారు? కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల పరిస్థితి ఏంటీ?

వీటికి ఎంత ఖర్చు అవుతుంది? మిగతా ప్రభుత్వ ఖర్చులెంత, అభివృద్ధి పనులకెంత, రోడ్లు, పాఠశాలలు, హాస్టల్స్ నిర్మాణం, వంటివిషయాలు ఎలా అమలు చేస్తారు? దళితులు, మైనార్టీలు, యువత, రైతాంగంపై ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్యక్రమాల నివేదిక ఏంటని నిలదీశారు?




ఏ రకంగా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారు? ఏయే భూములు అమ్మాలనుకుంటున్నారు? మూసీలో భూములు ఎంతమేర అమ్ముతారు? లేదా ఆక్రమించుకుంటారా? ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంలో ఉందన్నారు.

గతంలో బీఆర్ఎస్ ఆర్థిక పరిస్థితి భ్రష్టు పట్టించిందన్నారు. కాళేశ్వరం పేరుతో దోపిడీ చేస్తే కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి పది నెలల కాలంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందన్నారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయన్నారు. ఫ్లాట్లు, ప్లాట్లు కొనే పరిస్థితి లేదన్నారు. పరిశ్రమల స్థాపన ఆగిపోయిందన్నారు.

10 నెలల్లో జరిగిన ఒప్పందాలు, అప్పులపైన, ప్రభుత్వ స్థిరాస్తులపైన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

దున్నపోతు ఈనిందంటే తాడు తెమ్మాన్నాడంట? ఆలు లేదు చూలు లేదు నల్గొండకు నీరు వచ్చినట్లు అక్కడి రైతులను రెచ్చగొట్టారన్నారు. మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదు. మూసీకి రిటైనింగ్ వాల్ కట్టి కృష్ణా, గోదావరి, అనంతగిరిలో పుట్టించి నీరు తీసుకువస్తారా? అని ప్రశ్నించారు. ఈ పనికి ప్రతీఒక్కరూ స్వాగతం పలుకుతారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గులేకుండా రైతులను, ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు దిగుతుందన్నారు. ఇంతవరకు డీపీఆర్, ఆర్థిక ఒప్పందాలు, సరైన ప్రణాళిక లేదన్నారు. ఇళ్లు కూలగొట్టినందుకే బీజేపీ వ్యతిరేకించిందన్నారు. మూసీ ప్రక్షాళనకు కార్యకర్తలంతా కూలీలతోపాటు కలిసి పనిచేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యం, చేతకాని తనం, దుందుడుకు విధానం ప్రజలు అర్థం చేసుకోరని అనుకుంటే తప్పన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టండి. తెలంగాణ అవతరణకు పార్లమెంట్‌లో బీజేపీ కీలక పాత్ర వహించిందన్నారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు సామూహికంగా దోచుకుంటుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను ఇద్దరూ కలిసి భ్రష్టు పట్టిందన్నారు.

తెలంగాణను రక్షించుకోవాలసిన బాధ్యత ప్రజలపై, బీజేపీపై ఉందన్నారు. ఇందుకోసం బీజేపీ అన్నిరకాల పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్, పంటల బీమా లాంటి కేంద్ర పథకాలు ఏ రకంగా అమలు చేయబోతున్నారో? ఆరు గ్యారంటీలు ఏ రకంగా అమలు చేస్తారో? సమగ్రంగా శ్వేతపత్రం ప్రకటించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు.

పదేళ్లు కేసీఆర్ తెలంగాణకు అన్యాయం జరుగుతుందని మాట్లాడారని అన్నారు. అదే పల్లవిని సీఎం రేవంత్ రెడ్డి ఎత్తుకున్నారని అన్నారు. బీజేపీ వచ్చాక రాష్ట్రాలకు ఇచ్చే నిధుల పద్ధతిని పాటిస్తున్నామని తెలిపారు. రివల్యూషనరీ ఫండ్ ను 32 నుంచి 42 శాతానికి పెంచామన్నారు.

సిద్దిపేట, గజ్వేల్, భూపాలపల్లి, ఆసిఫాబాద్ కు ఎంత ఇచ్చారో? హరీష్ రావు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలోని ఏ రాష్ట్రమైనా కేంద్ర ప్రభుత్వం అదే విధానాన్ని అమలు చేస్తుంది తప్ప, ఆ పాలసీని మార్చలేదని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

### రేవ్ పార్టీ..

జన్వాడ రేవ్ పార్టీ నిజమో కాదో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవ్వరి ఫౌంహౌస్ అయినా దర్యాప్తు జరపాల్సిందేనని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పథకం ప్రకారం డ్రగ్స్ ను పెట్టి అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ లు, దొంగవీడియోలు గతంలో తీసి జడ్జిలకు కూడా ఇవన్నీ పంపారని అదంతా కుట్ర అని, ఆయన హయాంలో ఉన్న పోలీసులే వాంగ్మూలం ఇచ్చారని మంత్రి తెలిపారు. రెండు పార్టీలు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు చట్టబద్ధంగా విచారణ చేపట్టాల్సిందే అన్నారు. ఈ రెండు పార్టీలు మహాఘనులు, ఘనపాటి ఘనులు ఈ పార్టీలన్నారు.

మూరంగా, దౌర్జన్యంగా ముందుకు వెళ్లి ఇళ్లు కూల్చేవేయాలనుకుంటే బీజేపీ అడ్డుకుంటుందని, ప్రజలు సమాధానం చెబుతారని అన్నారు. బాపూఘాట్ లో స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలన్నారు. గాంధీ విగ్రహం కట్టాలన్నారు.

పోలీసు ఉద్యోగస్తులతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి ఇబ్బందులను పరిష్కరించాలని. బాస్‌లతో ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేయొద్దన్నారు. ఖచ్చితంగా కిందిస్థాయి పోలీసు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సామరస్యంగా వారికి న్యాయం చేయాలని, కక్షసాధింపు వేధింపు, సస్పెండ్‌లు చేయవద్దని బీజేపీ విధానమన్నారు.



# నింగి, నీటిపై ఎగిరే విమానం వస్తోంది

- ప్రకాశం బ్యారేజ్ టు శ్రీశైలం సీ ప్లేన్ సర్వీస్
- శ్రీశైలంలో నవంబర్ 9న ప్రారంభం
- ప్లేన్ సర్వీస్ కోసం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కృషి


**(శ్రీనివాస్ నాయక్)**

శ్రీశైలం పాతాళగంగలోని కృష్ణానది, బెజవాడ ప్రకాశం బ్యారేజీ ల్యాండింగ్ పాయింట్లుగా సీ ప్లేన్ సర్వీసును ప్రభుత్వం ప్రారంభించనుంది. శ్రీశైలంలో నవంబర్ 9న సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. లాంఛనంగా సీప్లేన్ సర్వీసును ప్రారంభించనున్నారు. ఈ ప్లేన్ సర్వీస్ కోసం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేశారు. గాలిలో ఎగర గలిగే, నీటిపై తేలగలిగే, ఎక్కడైనా ల్యాండ్ అవ్వగలిగే కెపాసిటీ ఉన్న ఈ సీ ప్లేన్స్ అమెరికా, మాల్దీవులు వంటి దేశాలలో పర్యాటకంగా అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీరప్రాంతం అధికంగా ఉన్న నేపథ్యంలో పర్యాటకంగా ఏపీకి ఇది బాగా ఉపయోగపడుతుందని రామ్మోహన్ నాయుడు ఈ ప్రాజెక్టు ఏపీకి వచ్చేలా కృషిచేశారు. ఈ విమానాలు పర్యాటకంగానే కాకుండా మెడికల్ ఎమర్జెన్సీ సమయంలో, ఏవైనా ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ఉపయోగపడతాయి. కేంద్రం సీ ప్లేన్ విధానాన్ని ప్రవేశపెట్టిన వెంటనే దానిని ఏపీలో అమలు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీప్లేన్ అందుబాటులోకి వస్తే పర్యాటకంగా అటు విజయవాడ, ఇటు శ్రీశైలంకు మంచి బూస్టప్ అవుతుంది. పర్యాటకులు ఒకే రోజు తక్కువ వ్యవధిలో రెండు పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం లభిస్తుంది. ప్రజాదరణ ఉంటే మరిన్ని సీ ప్లేన్ సౌకర్యలను ఇతర చోట్లకూడా ఏర్పాటు చేసే అవకాశాలు ఉంటాయి.

# పర్యాటక రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెడతాం

- బ్రిడ్జి లంకలో ఫ్లోటింగ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- 2025 ఏప్రిల్ నుంచి నూతన టూరిజం అభివృద్ధి కార్యక్రమాలు
- చిత్ర పరిశ్రమకు అవసరమైన ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తాం
- తెలుగు చలనచిత్ర పరిశ్రమ స్టూడియో ఈ ప్రాంతంలో ఏర్పాటు చెయ్యండి
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం,మహానాడు:**

రాష్ట్ర సాంస్కృతిక రాజధాని కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలో పర్యాటకం, సంస్కృతిని, సినిమాటోగ్రఫి రంగాలను సమ్మిళితం చేసి సమగ్ర అభివృద్ధిని సాధించే దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఆదివారం ఉదయం రాజమండ్రి వద్ద గోదావరి నదిలో బ్రిడ్జి లంకలో "ఆహ్వానం కిచెన్" ఫ్రాంచేజిస్ ఆధ్వర్యంలో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ను మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు కలిసి ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మరింత గుర్తింపు కలుగ చేసేందుకు, త్వరలోనే హేవలాక్ బ్రిడ్జి సమీపంలోని గోదావరి తీరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆ క్రమంలో రానున్న గోదావరి పుష్కరాలు నేపథ్యంలో గోదావరి తీరాన్ని అందంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు.

ఏదైనా ఒక ప్రాంతానికి పర్యాటకులు వస్తే కనీసం స రెండు మూడు రోజుల పాటు ఉండేలా వసతులు కల్పిస్తామని, అందుకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం తో అడుగులు వేయడం జరుగు తుందన్నారు. ఒక లక్ష రూపాయల పెట్టుబడి తో టూరిజం సర్క్యూట్ ల కనీసం 8 నుంచి 10 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సత్ఫలితాలు సాధిస్తామని మంత్రి వెల్లడించారు.

కేబినెట్ సబ్ కమిటీలోని దేవదాయ శాఖ, అటవీ శాఖ, వైద్య, పర్యాటక శాఖలతో కలిసి రాష్ట్రంలో ఎకో, అడ్వేంచర్, వెల్ నెస్, టెంపుల్ టూరిజంలను అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

అందాలొలికే గోదావరిలో బ్రిడ్జి లంకలో ఫ్లోటింగ్ రెస్టారెంట్‌ను ప్రారంభించడం పర్యాటకులకు మధురానుభూతిని కలిగిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఒకవైపు అందమైన గోదావరి నది, మరోవైపు నర్సరీలు ఆ మధ్యన ఫ్లోటింగ్ రెస్టారెంట్‌లో భోజనం చేయడం ప్రతి ఒక్కరూ మధురానుభూతిని కలుగ చేస్తుందని మంత్రి తెలిపారు.

ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఆహ్వానం కిచెన్ ఫ్రాంచేజీస్ దేశీయంగా మహానగరాల్లో ఒక ప్రత్యేక గుర్తింపును కలిగి ఉందని, ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఫ్లోటింగ్ రెస్టారెంట్ విజయవంతంగా కొనసాగాలన్నారు.నిబంధనలు పాటించి పది కాలాల పాటు విజయవంతంగా నిర్వహించడంలో నిబద్ధతతో ఉండాలని మంత్రి నిర్వాహకులకి శుభా శీస్సులు అందజేశారు.

రాబోయే ఐదేళ్ల కాలానికి పర్యాటక రంగంలో అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. కేరళ కంటే అందమైన ప్రదేశాలు ఉన్న ఆంధ్రప్రదేశ్లో పర్యాటక రంగం అభివృద్ధి చెందకపోవడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి ఉన్న సహజమైన ప్రకృతి అందాలతో ఇతర రాష్ట్రాలకన్నా పర్యాటకాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి తద్వారా ఆదాయం పెంపొందించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పర్యాటక రంగాన్ని పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా రావడం శుభ పరిణామమని పేర్కొన్న మంత్రి దుర్గేష్ రాష్ట్రానికి తద్వారా పర్యాటక రంగంలో విస్తృతంగా పెట్టుబడులు వస్తాయన్న ఆశాభావం ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అభిప్రాయపడ్డారు.

పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, టూరిజం బోర్డ్, అధికారులు అందరం ఐకమత్యంగా పని చేసి టూరిజంను అభివృద్ధి చేస్తామని మంత్రి ఉద్ఘాటిం చారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెరిగే కొద్దీ ఉపాధి కూడా అంతకి పదిఇంతలు స్థాయిలో పెరుగు తుందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం జరిగి చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని కాంక్షించారు. చిత్ర పరి శ్రమకు విశాఖపట్నం అన్ని విధాల అనుకూల ప్రాంతమని తెలుపుతూ స్టూడియోల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఏ. పద్మావతి, జనరల్ మేనేజర్ రాజారామ్, శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర టూరిజం బోర్డ్ సభ్యులు వాసిరెడ్డి రాంబాబు, టూరిజం ప్రాంతీయ సంచాలకులు వి స్వామి నాయుడు, జిల్లా టూరిజం అధికారి పి.వెంకటచలం, "ఆహ్వానం కిచెన్ ఫ్రాంచేజిస్" ప్రతినిధి శ్రీనివాస్, కూటమి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# 6 వేల మంది ఉద్యోగులకు రిటైర్మెంట్ డబ్బులు చెల్లించరా?

- ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ మూడు సంవత్సరాల తర్వాతే చెల్లిస్తాం అనడం దుర్మార్గం
- ఒక డీఏ మాత్రమే ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులను నిరాశపరిచారు
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15 డీఏలను ఉద్యోగులకు ఇచ్చాము
- సిద్దిపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన మన్మోహన్ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట,మహానాడు:**

పదవీ విరమణ పొందిన మన్మోహన్‌కు శుభాకాంక్షలు. మన్మోహన్ నాకు కేసీఆర్ కుటుంబానికి ఎంతో ఆత్మీయులు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన వారి జీతాల నుండి కొంత భాగాన్ని కట్ చేసి.. ప్రభుత్వం రిటైర్డ్ అయినప్పుడు ఇచ్చే మీ రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు.

రిటైర్మెంట్ అయిన చివరిరోజే రిటైర్మెంట్ డబ్బులు ఇవ్వాలి. కానీ, ఇప్పుడు రెండు, మూడు సంవత్సరాలు అయినా అందే పరిస్థితి లేదు.డీఏలు కూడా రెండు వస్తాయేమో అనుకుంటే.. కేవలం ఒక్క డీఏ మాత్రమే ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులను నిరాశ పరిచింది ఈ ప్రభుత్వం.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 15 డీఏలను ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చాము.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 6,000 మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. కానీ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ డబ్బులు ఇంకా ఇవ్వలేదు. ప్రభుత్వ ఉద్యోగులుగా రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే డబ్బుతో వారు చేయాల్సిన బాధ్యతను, వారి అవసరాలను ప్లాన్ చేసుకుంటారు. ఈ ప్రభుత్వం పెట్టాడు ఉద్యోగులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది.

ఉద్యోగుల 20, 30 సంవత్సరాల కష్టార్జితాన్ని రిటైర్మెంట్ సమయంలో ప్రభుత్వం ఇవ్వకపోవడం దురదృష్టకరం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ అయిన చివరిరోజే రిటైర్మెంట్ డబ్బులు ఉద్యోగుల చేతికి వచ్చేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎప్పుడు వస్తాయో కూడా తెలియని పరిస్థితి నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులకు ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలి.

## తెలంగాణ నుంచి ఏపీకి వచ్చిన ఐఏఎస్‌లకు పోస్టింగ్

**విజయవాడ, మహానాడు:** తెలంగాణ నుంచి ఏపీకి వచ్చిన ఐఏఎస్‌లకు ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఏపీ టూరిజం ఎండీగా ఆమ్రపాలికి పోస్టింగ్ ఇస్తూ టూరిజం అథారిటీ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించింది.

కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్ ను నియమించగా, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణకు బాధ్యతలు ఇస్తూ జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చింది. కార్మిక శాఖ అదనపు బాధ్యతల నుంచి నాయక్ ను రిలీవ్ చేసింది. పురావస్తు శాఖ కమిషనర్ వాణిమోహన్ ను బదిలీ చేసి, జీఏడీ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. జీఏడీ నుంచి పోలభాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024 ||

# కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ!

- యజమాని కేటీఆర్ బావమరిది



**హైదరాబాద్, మహానాడు:** జన్వాడ ఫామ్‌హౌస్ లో రేవ్ పార్టీ జరిగింది. ఈ మేరకు పోలీసులు నిర్ధారించారు. దీని యజమాని రాజ్ పాకాల అని, ఈయన కేటీఆర్ బావమరిది అని పోలీసులు తెలిపారు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరుగుతోందని అందిన పక్కా సమాచారంతో నార్సింగి పోలీసులు, ఎక్సైజ్, ఎస్‌వోటీ అధికారలతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. 21 మంది పురుషులు, 14 మంది స్త్రీలు పార్టీలో పాల్గొన్నారని, ముందస్తు అనుమతులు లేని లిక్కర్ పార్టీగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. 10.5లీ విదేశీ మద్యంతోపాటు భారీగా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్నిఫర్ డాగ్ స్క్వాడ్ పరిశీలనలో పార్టీలో పాల్గొన్న కొందరు పురుషులు నిషేధిత డ్రగ్స్ వాడారనే అనుమానంతో పరీక్షలు నిర్వహించగా విజయ్ మద్దూరి అనే వ్యక్తికి కొకైన్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. తదుపరి రక్తపరీక్షల నిమిత్తం నిందితుడిని ఆసుపత్రికి పోలీసులు తరలించారు. మోకిలా పీఎస్ లో కేసు నమోదు చేశారు.

# విషపు నాగు జగన్

- జగన్‌కి ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదా?
- వైఎస్ మరణానికి బాబు కారణం అయితే, మీరు అధికారంలో ఉండి 5 ఏళ్లు గాడిదలు కాశారా?
- ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు?
- మీరు చదివింది జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని సాయి రెడ్డి ప్రమాణం చేయగలరా ?
- వైఎస్ మ్యాండేట్ అబద్ధం అని మీ బిడ్డల మీద ప్రమాణం చేయగలరా ?
- వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఫైర్

**విజయవాడ,మహానాడు:**

తన తండ్రి దివంగత నేత వైఎస్ మృతికి చంద్రబాబు కారణమంటున్న విజయసాయిరెడ్డి, ఐదేళ్ల అధికారంలో దానిపై విచారణ జరపకుండా గాడిదలు కాస్తున్నారా? ప్రత్యేక విచారణ జరిపి, నిందితులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి నిలదీశారు. తనను వెంటాడి.. వేటాడే కాటేసే విషపు పాముగా అభివర్ణించిన విజయసాయిరెడ్డికి.. మీ నాయకుడు జగన్ విషపు నాగు అని కౌంటర్ ఇచ్చారు.

షర్మిలారెడ్డి ఇంకా ఏమన్నారంటే.. సాయి రెడ్డి గారు..మీరు చదివింది జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా? ఆస్తుల గురించి నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ మ్యాండేట్ అబద్ధం అని మీ బిడ్డల మీద ప్రమాణం చేయగలరా ? మీరు కూడా జగన్ మోహన్ రెడ్డి మోచేతి నీళ్ళు తాగిన వాళ్ళే. ఇప్పుడు మళ్ళీ తన స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకి ఈడ్చిన విషపు నాగు జగన్ కాదా ?

రాజకీయంగా,ఆర్థికంగా జగన్ వల్ల బలపడిన వాళ్ళే. మీరు ఇలా కాకపోతే ఎలా మాట్లాడుతారులే. వైఎస్ మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదు. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చింది వైఎస్. బంగారు బాతును ఎవరు చంపుకోరు.

సొంత కళ్లను ఎవరు పొడుచుకోరు.

వైఎస్‌మరణానికి చంద్రబాబు కారణం అయితే, మీరు అధికారంలో ఉండి 5 ఏళ్లు గాడిదలు కాశారా? ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించ లేదు? దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయట



పెట్టలేదు? దోషులను ఎందుకు శిక్షించలేదు? అనుమానం ఉండి, 5 ఏళ్లు అధికారంలో ఉండి, ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వెయ్యలేదు? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా ?

వైఎస్ మరణం తర్వాత చార్జిషీట్ లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కాదా? కేసుల నుంచి బయట పడటానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా ? చేయకపోతే జగన్ సీఎం అయిన వెంటనే, మొదటగా అడ్వకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారు ? ఇప్పుడు మళ్ళీ తన స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకి ఈడ్చిన విషపు నాగు జగన్ గారు కాదా ?

చంద్రబాబుతో నాకు ఎటువంటి వ్యక్తిగత సంబంధాలు లేవు. వైఎస్ తన బిడ్డ పెళ్లికి చంద్రబాబుని పిలిచారు. అలాగే నేను కూడా పిలిచాను. ప్రతిపక్ష నేతను పెళ్లికి ఆహ్వానిస్తే.. నా చీర గురించి కూడా విపరీత అర్థాలు తీసే మీలాంటి వాళ్ళకు సభ్యతాసంస్కారం ఉందని ఎలా అనుకోవాలి? జగన్‌కి ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదా? ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా.. చంద్రబాబే కనిపి స్తున్నట్లుంది. చంద్రబాబు కళ్ళల్లో ఆనందంచూడ టానికో.. ఆయన బ్రాండింగ్‌నుఫాలో అవ్వడానికో.. ఆయన్ను ఇంప్రెస్ చేయడానికో.. పని చేయాల్సిన అవసరం వైఎస్ బిడ్డకు ఎన్నటికీ రాదని మాట ఇస్తున్నా.

# రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు

- విందును కేటీఆర్‌కి అంటగట్టడం చిల్లర రాజకీయాలకు పరాకాష్ట
- తప్పుడు ఆరోపణలు రేవంత్ రాజకీయ నీచత్వానికి పరాకాష్ట
- ఇది రేవంత్ రెడ్డి నమ్ముకున్న చిల్లర రాజకీయాలకు నిదర్శనం
- శిఖండి రాజకీయాలు చేయొద్దు
- బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ శ్రవణ్ దాసోజు ధ్వజం



**హైదరాబాద్,మహానాడు:**

"కొండని తొవ్వితే రేవంత్ రెడ్డికి చివరకు ఎలుక కూడా దొరుకలే.ఇంటికి-ఫార్మ్‌హౌసుకూ తేడా తెల్వదా?" అంటూ బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ శ్రవణ్ దాసోజు.. రేవంత్ రెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి తన కుతంత్ర రాజకీయాలను కొనసాగిస్తున్నారని, కేటీఆర్‌ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"రాజ్ పాకాల తమ కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో విందు చేసుకుంటున్న సమయంలో, 300 మంది పోలీసులతో ఇంటిపై దాడి చేసి, ఆ విందును రేవ్ పార్టీగా చిత్రీకరించడం, ఇంటిని ఫార్మ్ హౌస్‌గా చూపించడం, పైగా ఆ విందును కేటీఆర్‌కి అంటగట్టడం, చిల్లర రాజకీయాలకు పరాకాష్ట. డ్రగ్స్, రేవ్ పార్టీ అంటూ తప్పుడు ప్రచారం చేయడం ద్వారా ప్రజా సమస్యలను, అలాగే ప్రభుత్వ అవినీతిని మరుగున పెట్టడమే రేవంత్ రెడ్డి కుట్ర పూరిత ఉద్దేశం" అని శ్రవణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుల కుటుంబాలను, వారి వ్యక్తిగత జీవితాలను రాజకీయాల్లోకి లాగుతూ, ముఖ్యమంత్రి హోదాను, ప్రజా ప్రభుత్వ హోదాను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డిని తప్పుబట్టారు.

"ఈ చిల్లర రాజకీయాలు ప్రభుత్వ ప్రాధాన్యతలుగా మారడటం బాధాకరం అని అన్నారు. ఇది రేవంత్ రెడ్డి కురుచ మనస్తత్వానికి, ఆయన నమ్ముకున్న చిల్లర రాజకీయాలకు నిదర్శనం మాత్రమే." అని తేల్చి చెప్పారు. దీనికి తోడు, కొంతమంది కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు సందట్లో సడే మియా లెక్క, కేటీఆర్‌ని లక్ష్యంగా చేసుకుని పనికిరాని ఆరోపణలు చేస్తూ, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. "చేతనైతే ప్రజాసమస్యలపై పోరాడండి, కానీ కుటుంబ సభ్యులను వీధుల్లోకి లాగి శిఖండి రాజకీయాలు చేయొద్దు." అని ఆయన సలహా ఇచ్చారు.

# ఇక ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు?

**హైదరాబాద్, మహానాడు:**

ఆర్టీసీ ఆదాయాన్ని పెంచు కునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కార్గోలో బుక్ చేసిన వస్తువులను వినియోగదారులకు ఇంటి వద్దకే అందించే సౌకర్యం ఈరోజు నుండి కల్పించ నున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా నేటి నుంచి హైదరాబాద్ లో హోండెలివరికి శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని వెల్లడించారు.

హైదరాబాద్ లోని 31 ప్రాంతాల నుంచి హోం, డెలివరీ సేవలు అందు బాటులో ఉంటాయని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్స్ నుంచి హైదారాబాద్‌లో ఎక్కడికైనా హోండెలివరి చేయవచ్చని చెప్పారు.





రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా హోం డెలివరీ సేవలు అందించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు హోం,డెలివరీ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.

# బెదిరింపులకు బిఆర్ఎస్ సోషల్ మీడియా భయపడదు

- జగ్గారెడ్డి మూడు నెలల కింద మాట్లాడిన వీడియో అది
- బిఆర్ఎస్ సోషల్ మీడియాపై జగ్గారెడ్డి పనికిమాలిన మాటలు
- తప్పుడు పోస్టులు పెట్టే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి ఉంది
- బిఆర్ఎస్ నేత వై. సతీష్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలల అయింది. ఆరు గ్యారెంటీలు,420 హామీలను కాంగ్రెస్ పార్టీ మర్చిపోయింది. మహిళలకు ప్రతినెల 2,500 ఇస్తామని చెప్పి మాట తప్పారు. ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ సోషల్ మీడియా పోరాటం చేస్తోంది.

బిఆర్ఎస్ సోషల్ మీడియాను అణిచివేయాలని చూస్తున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు ఎక్కడా భయపడటం లేదు. సీఎం,పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బిఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలను బెదిరిస్తున్నారు. బెదిరింపులకు బిఆర్ఎస్ సోషల్ మీడియా భయపడదు.

స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీకి సోషల్ మీడియా కార్యకర్తలు పని చేస్తున్నారు. ఎక్కువ పోస్టులు పెడితే గిఫ్టులు ఇస్తామని కాంగ్రెస్ సోషల్ మీడియా వాళ్లకు నేతలు అభయం ఇస్తున్నారు. జగ్గారెడ్డి బిఆర్ఎస్ సోషల్ మీడియాపై పనికిమాలిన మాటలు మాట్లాడారు. సంగారెడ్డి మహిళా కలెక్టర్ ను జగ్గారెడ్డి అవమానించారు.

బిఆర్ఎస్ సోషల్ మీడియా ఏం తప్పు చేసిందో



జగ్గారెడ్డి చెప్పాలి. మహిళల పట్ల గౌరవం ఉంటే కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయాలి. అధికారులను తిట్టాలని కార్యకర్తలను జగ్గారెడ్డి ప్రోత్సహించారు. మూడు సంవత్సరాలు కింద మాట్లాడింది అని జగ్గారెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియాలో మహిళలు సైతం ఉన్నారు. ఆడబిడ్డలను జగ్గారెడ్డి అవమానించారు.

బిఆర్ఎస్ సోషల్ మీడియాపై కేసు పెడుతున్నట్లు పోలీసులు ట్విట్టర్‌లో పోస్టు పెట్టారు. జగ్గారెడ్డి మాట్లాడిన మాటలు మూడు సంవత్సరాల క్రితం వీడియో అని పోలీసులు ఎట్లా నిర్ధారిస్తారు? జగ్గారెడ్డి మూడు నెలల

కింద మాట్లాడిన వీడియో అది. బిఆర్ఎస్ సోషల్ మీడియాపై తప్పుడు కేసులు,అక్రమ కేసులు పెట్టడం మానుకోండి. తప్పుడు కేసులు పెట్టే అధికారులను వదిలిపెట్టేది లేదు. బిఆర్ఎస్ సోషల్ మీడియా ఎప్పుడూ తప్పుడు ప్రచారాలు చేయలేదు. తప్పుడు పోస్టులు పెట్టే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి ఉంది.

# కుటుంబంలో రాజకీయంగా షర్మిల ఒంటరి

- చంద్రబాబు వదిలిన విషపు బాణం షర్మిల
- వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి,మహానాడు:**

వైయస్ జగన్‌ను నేరుగా ఎదుర్కోలేక షర్మిల అనే విషపు బాణాన్ని చంద్రబాబు ప్రయోగించారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. 2009లో సోనియాగాంధీ నిబంధనలకు రాజీపడి ఉంటే జైలుకు వెళ్లాల్సిన పరిస్థితే వచ్చేది కాదని గుర్తు చేశారు. 2014లో రైతు రుణమాఫీ హామీ ఇచ్చి ఉంటే అధికారంలోకి వచ్చేవారమని తెలిసినా అబద్ధపు హామీ ఇవ్వలేనని నిజాయితీగా వ్యవహరించారు కాబట్టే ప్రతిపక్షంలో ఉండి పోయారని తెలిపారు.

అటు కుటుంబంలోనూ, ఇటు రాజకీయంగానూ ఒంటరైన షర్మిల ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పెళ్ళైన 25 ఏళ్ల తర్వాత కూడా స్వార్జిత ఆస్తుల్లో, చెల్లికి 40 శాతం ఆస్తిని ఈరోజుల్లో జగన్ కాబట్టే పంచగలిగారని, అందుకు అంగీకరించిన ఆయన సతీమణి భారతమ్మని అభినందించాలన్నారు.

ఆస్తుల మీద మమకారంతో వైఎస్సార్ కుటుంబానికి చెడ్డ పేరు తెచ్చేలా తన అన్నకు రాసిన లేఖ



లీక్ చేసి మీడియాలో చర్చలు జరగడానికి కారణమైన షర్మిలను వైఎస్సార్ అభిమానులు ఎప్పటికీ క్షమించరని ఆయన స్పష్టం చేశారు. తల్లి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని టీడీపీకి వత్తాసు పలికేలా వ్యవహరిస్తున్న షర్మిల.. ఆ పార్టీ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన తన లేఖ, ఎంవోయూకు సమాధానం చెప్పాలని అన్నారు.

చంద్రబాబు, తన సొంత చెల్లెళ్లకు, తమ్ముడికి ఎన్ని ఆస్తులు పంచాడో ప్రకటన చేయాలని భూమన కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలిపిరి దాడి తర్వాత పరామర్శించడానికి వెళ్తే రామ్మూర్తినాయుడును బండ బూతులు తిట్టి అవమానించాడని.. మరో సందర్భంలో తిరుపతి వచ్చినప్పుడు తమ్ముడిని తిట్టిన చంద్రబాబు, తమ్ముడే తనను తిట్టినట్లు తల్లి అమ్మణ్ణమ్మకు చెప్పారని తెలిపారు. ఒక విషయమై అరబిందో వారి నుంచి రూ.40 లక్షలు వసూలు చేసిన చంద్రబాబు, ఆ తర్వాత వారికి ముఖం చాటేసిన విషయాన్ని కూడా రామ్మూర్తి నాయుడు చెప్పారని వివరించారు.





# స్వదేశ్ మేళాకు వేదికగా నిలవడం గర్వంగా ఉంది

- స్వదేశీ మేళా ముగింపు కార్యక్రమానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,మహానాడు:**

స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీవీ మార్గ్ పీపుల్స్ ప్లాజాలో జరుగుతున్న స్వదేశీ మేళా ముగింపు కార్యక్రమానికి పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అపారమైన చారిత్రక వైభవాన్ని, ఘనమైన సాంస్కృతిక వైవిధ్యాన్ని కలిగిన హైదరాబాద్ స్వదేశ్ మేళాకు వేదికగా నిలవడం గర్వంగా ఉందన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు. తెలంగాణకు వచ్చిన అతిథులకు తమ వంతు సహకారం అందించేందు మా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. అనంతరం మంత్రి జూపల్లి పలు స్టాళ్లను సందర్శించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన స్టాల్స్ బాగున్నాయని కితాబునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత కన్వీనర్ హరీశ్ బాబు, భారత్ అభియాన్ ప్రాంత కన్వీనర్ జి రమేష్ గౌడ్, స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేన్ రెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత కోకన్వీనర్లు సిద్దుల అశోక్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సహాయ మంత్రి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**హైదరాబాద్, మహానాడు:**

రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు.. దీనికి ఆయన స్నేహితుడు బండి సంజయ్ సహాయ మంత్రిగా సహాయం చేస్తున్నాడు. రైతులకు రుణమాఫీ జరగలేదు, రైతుబంధు పడలేదు. రైతులు ఇబ్బందులు పడుతుంటే వాటి గురించి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్క మాట మాట్లాడలేదు.

కానీ ఒక ప్రైవేట్ పార్టీ గురించి వెంటనే బండి సంజయ్, రఘునందన్ రావు ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే.. బండి సంజయ్ తన స్నేహితుడు రేవంత్ రెడ్డికి సహాయం చేస్తూ సహాయ మంత్రిగా పనిచేస్తున్నాడు.

# ఆరేళ్లు పాటు ఐసీసీ ఛైర్మన్‌గా జై షా

- ఐసీసీలో కొనసాగుతున్న భారత్ ఆధిపత్యం





**దుబాయ్:** డిసెంబర్ 1 నుంచి ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న జై షా రెండు విడతల్లో (చెరో మూడేళ్లు) ఆరేళ్ల పాటు ఐసీసీ ఛైర్మన్ పదవిలో కొనసాగనున్నాడని తెలుస్తుంది. దుబాయ్ వేదికగా ఇటీవల జరిగిన ఐసీసీ బోర్డు సభ్యుల సమావేశంలో ఈ విషయాన్ని ఖరారు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఐసీసీ ఛైర్మన్ పదవి మూడు విడతల్లో ఆరేళ్ల పాటు ఉంది. ఈ మోడల్ లో స్వల్ప మార్పులు చేసినట్లు తెలుస్తుంది.

# రైతుల సంక్షేమం కోసం విస్తృత ప్రణాళికలు

- సన్నపంటలకు బోనస్
- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట,మహానాడు:**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసే సంక్షేమ పథకాలు అమలుచేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. ఈ పథకాల ద్వారా రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఆదివారం జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మద్దతు ధరతో రైతుల సురక్షిత జీవనం, రైతుల



సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ధాన్యానికి మద్దతు ధరను నిర్దేశించి, రైతులకు ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది.

సంగారెడ్డి జిల్లాలో 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులు కనీస ధరకు తమ పంటను విక్రయించేందుకు సౌకర్యం కల్పించింది. దీనివల్ల రైతులు తమ కష్టానికి తగిన ధర పొందే అవకాశం లభిస్తుందని మంత్రి తెలిపారు. సంస్కరణలలో భాగంగా సన్నపంటలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధిని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో, సన్నపంటలపై ప్రత్యేక బోనస్ ప్రకటించడం జరిగింది. సన్నకు 500 రూపాయల బోనస్ అందించడం ద్వారా రైతులకు మరింత ఆదరణ కల్పించడమే లక్ష్యమని వివరించారు.


# కడియం శ్రీహరి రాజకీయ వ్యభిచారి

- శ్రీహరి కుమార్తె ఎంపీ కావ్య, అల్లుడు నజీర్ హాంకాంగ్,సింగపూర్‌లో ఆస్తులు కొనుక్కున్నారు
- కడియం శ్రీహరికి దళిత దొరగా పేరు
- మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య

**హైదరాబాద్,మహానాడు:**

కడియం శ్రీహరి కేసీఆర్, కేటీఆర్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి శుద్ధపూసలా మాట్లాడుతున్నారు.రాజకీయ వ్యభిచారిలాగా కడియం శ్రీహరి వ్యవహరిస్తున్నారు. టీడీపీ ఎమ్మెల్యే పదవికి,డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీ పెట్టారు. అనేక సందర్భాల్లో కేసీఆర్ ఎమ్మెల్యే,ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశారు.

కడియం శ్రీహరి ముందు బెంచి నుండి వెనుక బెంచిలో కూర్చునే స్థాయికి వచ్చారు. ఫిరాయింపు చట్టాలపై గౌరవం ఉందని కడియం శ్రీహరి మాట్లాడటం సిగ్గుచేటు. 1994లో కడియం శ్రీహరికి ఎమ్మెల్యే అయ్యేనాటికి డొక్కు స్కూటర్ ఉండేది. ఎన్టీఆర్ పిలిచి కడియం శ్రీహరిని ఎమ్మెల్యే చేసి మంత్రిని చేశారు.



ఎన్టీఆర్‌కు కడియం వెన్నుపోటు పొడిచి చంద్రబాబుతో జత కలిశారు. సాంఘీక సంక్షేమ శాఖమంత్రిగా చేసి కడియం కుబేరుడు అయ్యారు. మంత్రిగా కడియం శ్రీహరి 8 శాతం కమీషన్ తీసుకున్నారు. శ్రీహరి కుమార్తె ఎంపీ కావ్య, అల్లుడు నజీర్ హాంకాంగ్, సింగపూర్‌లో ఆస్తులు కొనుక్కున్నారు.

చంద్రబాబు హయాంలో విద్యాశాఖామంత్రిగా ఒక్కో డీఈఓ పోస్టును రెండు కోట్లకు కడియం శ్రీహరి అమ్ముకున్నారు. ఒక్కో హైడల్ ప్రాజెక్టులో కడియం ఐదు కోట్లు తీసుకున్నారు. కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పని చేశారు. కడియం శ్రీహరికి దళిత దొరగా పేరు పెట్టారు. 1999లో ఒక్కో ఓటుకు కడియం శ్రీహరి 500 రూపాయలు ఇచ్చి నాపై గెలిచారు. ఒక పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి వేరే పార్టీలో చేరితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. నేను కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా,

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీలో చేరాను. కడియం శ్రీహరి పదవుల్లో ఉండి పార్టీలు మారారు.

నాపైన లేనిపోనివి చెప్పి కడియం శ్రీహరి, నా డిప్యూటీ సీఎం పదవిని లాక్కున్నారు. నేను 12 సంవత్సరాలుగా స్టేషన్ ఘన్ పూర్ లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేశాను. కేసీఆర్ ను కడియం శ్రీహరి నమ్మకద్రోహం చేశారు. శ్రీహరి బ్లాక్మెయిల్ చేసి. బిడ్డకు ఎంపీ టిక్కెట్ ఇప్పించుకున్నారు.

కేసీఆర్ ఎంపీ టిక్కెట్ ఇచ్చి, పార్టీ ఫండ్ ఇచ్చాక కడియం శ్రీహరి పార్టీ మారారు.

కేసీఆర్ కడియం శ్రీహరికి ఏం తక్కువ చేశాడు? కేసీఆర్ ఎంపీ,డిప్యూటీ సీఎం,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. కడియం శ్రీహరి

అభివృద్ధి నిరోధకుడు. స్టేషన్ ఘన్ పూర్ కు టెక్స్ టైల్ పార్క్,డిగ్రీ కళాశాల రాకుండా చేశారు. స్టేషన్ ఘన్ పూర్ ను మున్సిపాలిటీ కాకుండా చేశారు. కడియం శ్రీహరి ఎప్పుడు గెలిచినా తక్కువ మెజారిటీతో గెలిచారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాఫ్ అయింది. ఆరు గ్యారెంటీలను అటకెక్కించారు. రేవంత్ రెడ్డికి కడియం శ్రీహరి వంత పాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని కడియం శ్రీహరి అన్నారు. స్థాయిని మరిచి కేసీఆర్ ను కడియం శ్రీహరి విమర్శిస్తే చూస్తూ ఊరుకోము.


జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024




మల్కాజిగిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె అను శ్రేయా ఆదిత్యల వివాహం శంషాబాద్ లోని జీఎంఆర్ ఏరినా లో ఘనంగా జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, మాజీ మంత్రులు మల్లా రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు సునీత లక్ష్మా రెడ్డి, మాధవరం కృష్ణా రావు, కేపీ వివేకానంద గౌడ్, లక్ష్మా రెడ్డి, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాగంటి గోపీ నాథ్, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడులు

**7 లీటర్ల మద్యం స్వాధీనం : ఎక్సైజ్ పోలీసుల వెల్లడి**


**పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు**

**పార్టీలో 14 మంది మహిళలు సహా 42 మంది**

**ఓ వ్యక్తి కొకైన్ తీసుకున్నట్టు నిర్ధారణ కావడంతో కేసు నమోదు**

**డ్రగ్స్ ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు**

హైదరాబాద్,మహానాడు: జన్వాడ ఫామ్‌హౌస్‌పై గత రాత్రి సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫాంహౌస్‌లో పెద్ద శబ్దాలతో పార్టీ నిర్వహిస్తున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించారని, 7 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, అందులో కర్ణాటక మద్యంతో పాటు విదేశీ లిక్కర్ కూడా ఉందని ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. పార్టీలో 14 మంది మహిళలు సహా 42 మంది పాల్గొన్నట్టు గుర్తించారు. పరీక్షల్లో ఓ వ్యక్తి కొకైన్ తీసుకున్నట్టు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేశారు. ఘటనా స్థలం నుంచి విదేశీ మద్యం, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీపై డ్రగ్స్ ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

**పరారీలో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల**

జన్వాడ ఫాంహౌస్ పై దాడులు జరిగిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల పరారీలో ఉన్నారని ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ఏ1గా ఫాంహౌస్ సూపర్ వైజర్ కార్తీక్, ఏ2గా రాజ్ పాకాల ఉన్నారని వివరించారు. దర్యాప్తు జరుగుతోందని, త్వరలోనే మరికొన్ని విషయాలు వెల్లడవుతాయని తెలిపారు.

## ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ వద్దు

- **ప్రతి దశలోనూ తనిఖీ చేయాలి**
- **ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు**



అమరావతి, మహానాడు: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడకూడదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉపాధి హామీతోపాటు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు వచ్చిన క్రమంలో వాటిని సక్రమంగా, పారదర్శకంగా సద్వినియోగం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం 13,326 పంచాయతీల్లో అభి వృద్ధి పనుల నాణ్యతను అధికారులు తనిఖీ చేశారు. వీటిపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ, ఉపాధి హామీ పథకం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో పవన్ కల్యాణ్ ఆదివారం ఉదయం సమీక్షించారు.

2024 -25 సంవత్సరంలో సిమెంట్ రోడ్లు 3,000 కిలోమీటర్లు, బీటీ రోడ్లు 500 కిలోమీటర్లు, గోకులాలు 22,525, ఫారం పాండ్లు 25,000 , 30,000 ఎకరాలకు సంబంధించి నీటి సంరక్షణ కందకాలు చేపట్టామని, వాటి పనులు పల్లె పండుగ నుంచి మొదలుపెట్టామని తెలిపారు. ఈ పనులు నిర్దేశించిన విధంగా సాగుతున్నాయని వివరించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ "ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపట్టే పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేయాలి. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలి. పనులు ఏ దశలో ఉన్నాయో కూడా ప్రజలకు తెలియచేస్తే పారదర్శకత వస్తుంది. గత పాలకుల మాదిరి పంచాయతీలకు దక్కాల్సిన నిధులను పక్కదారి పట్టడం లేదని ప్రజలకు తెలుస్తుంది. అదే విధంగా సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డుల ద్వారా కూడా ఏ పంచాయతీకి ఎంత నిధులు అందాయో, వాటి ద్వారా చేస్తున్న పనులు ఏమిటో కూడా ప్రజలకు వివరించే ప్రక్రియను కూడా ప్రభావవంతంగా చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభల నిర్వహణ, పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా పనుల ప్రారంభం జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాయి. అదే విధంగా సర్కారు చేపట్టిన అభివృద్ధి పనులను సైతం నాణ్యంగా పూర్తి చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలి" అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సవిత

హైదరాబాద్/అమరావతి, మహానాడు: ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తె వివాహంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొన్నారు. హైదరాబాద్ లోని





సిటాడెల్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం జరిగిన ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు గాయత్రి సొనాక్షి, రుత్విక్ సాయిని మంత్రి సవిత ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, పలు శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకరాయి వేయని సంస్థలకు గనుల కేటాయింపు ఎందుకు?

- **ప్రభుత్వ భూముల్ని ఆక్రమించుకున్నందుకు జగన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి**
- **గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు డిమాండ్**



గురజాల, మహానాడు: జగన్ రెడ్డి సరస్వతి పవర్ అక్రమాలపై ఏసీబీ, సీఐడీ విచారణకు ఆదేశించాలని, తండ్రి అధికారం చాటున దోపిడీ, జగన్ ధనదాహానికి పరాకాష్ఠ సరస్వతి పవర్ కంపెనీ అని, పేదల జీవితాలు బలిపెట్టి అడ్డదారుల్లో రూ.10 వేల కోట్ల సంస్థ అధిపతి అయ్యారని గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం మీడియాతో ఏమన్నారంటే.. రాజా ఆఫ్ కరప్షన్ పేరిట ఈ అవినీతి బాగోతాన్ని గతంలోనే వెలుగులోకి తెచ్చాం.

వై.ఎస్. అధికారాన్ని అడ్డంపెట్టుకుని రూ.లక్ష కోట్లకు పైగా జగన్ దోపిడీ చేశారు. సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ అక్రమాలపై 2008 నుంచే వ్యక్తిగతంగానూ పోరాటం చేస్తున్నాం. పోరాటాల ఫలితంగానే 2014 అక్టోబర్-9న సరస్వతి పవర్ గనుల కేటాయింపు రద్దు. 2019లో అడ్డదారుల్లో పునరుద్ధరించి, శాశ్వత నీటి కేటాయింపులు చేసుకున్నారు. జగన్ అక్రమాల్ని ప్రశ్నించినందుకు 2019-24 మధ్య తీవ్ర వేధింపులు, పోలీస్‌కేసులు. భూములు నష్టపోయిన రైతులపైకి రౌడీమూకలను పంపి అరాచకాలకు పాల్పడ్డారు. నాడు రైతులపై దాడులు చేసిన రౌడీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలి. 15 ఏళ్లయినా ఇటుకరాయి వేయని సంస్థలకు ఇంకా గనుల కేటాయింపులు ఎందుకు?. సరస్వతి పవర్‌కి సున్నపురాయి గనుల కేటాయింపులను సమీక్షించి, రద్దు చేయాలి. ప్రభుత్వ భూముల్ని ఆక్రమించుకున్నందుకు జగన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అనుమతుల కోసం తప్పుడు పత్రాలు సమర్పించినందుకూ జగన్ ను జైలుకి పంపాలి.

## అన్నీ ఈ జన్మలోనే అనుభవిద్దాం..

- **ఓ సైకాలజిస్ట్ తన కొడుకుకు రాసిన మార్గదర్శక లేఖ**



ఓ సైకాలజిస్టు తన కుమారుడికి జీవితం- సంఘం-ప్రజల భావనలు- బాధ్యతలు వివరిస్తూ ఒక సుదీర్ఘ లేఖ రాశారు. ఆ తండ్రి తన కుమారుడికి ఏమి హితోపదేశం చేశారో చూద్దాం.

నీకు నచ్చని వారి పట్ల పగ పెంచుకోకు. నిన్ను మంచిగా చూసుకునే బాధ్యత ఎవరికీ లేదు, మీ అమ్మ కు నాకు తప్ప. నీతో మంచిగా ఉన్నవారికి, విలువ నివ్వు. వారితో కృతజ్ఞతతో ఉండు. అడవిలో ఒక్కొక్క జంతువుకు ఒక్కొక్క లక్షణం ఉంటుంది. సమాజములో అన్ని లక్షణాలున్న వారు ఒకేలా ఉంటారు. ఒక వ్యక్తి నీకు మంచిగా ఉన్నప్పుడు, అతను మిమ్మల్ని నిజంగా ఇష్టపడుతున్నాడని అర్థం కాదు. నీవు జాగ్రత్తగా ఉండాలి, తొందరపడి అతన్ని నిజమైన స్నేహితుడిగా పరిగణించవద్దు.

నీవు ఇష్టపడేదాన్ని ఇష్టపడే మనిషిని కోల్పోయినప్పుడు, నీవు కృంగి జీవితాన్ని కష్టం చేసుకోవద్దు అన్నీ సృష్టిలో భాగమే. జరిగే వన్నీ మంచికే నని భావించు.

జీవితం చాలా చిన్నది. ఏ రోజు నీ జీవితాన్ని వృధా చేసుకోవద్దు ఆ రోజు తిరిగి రాదు .ఎంత త్వరగా నీ జీవితాన్ని విలువైనదిగా భావిస్తావో, అంత త్వరగా జీవితాన్ని ఆనందిస్తావు.. విలువయినదిగా చేసుకొంటావు.

ప్రేమ అనేది ఒక అస్థిరమైన అనుభూతి, ఈ అనుభూతి కాలంతో పాటు, ఒకరి మానసిక స్థితితో పాటు మారుతూ ఉంటుంది. మీ ప్రియమైన వ్యక్తి మిమ్మల్ని విడిచిపెట్టినట్లయితే, ఓపికపట్టండి, కాలం మీ బాధను విచారాన్నీ సమాధానం ఇస్తుంది. ప్రేమ యొక్క అందం మరియు మాధుర్యాన్ని అతిగా ఊహించుకొవద్దు బాధలను అతిగా ఊహించుకోవద్దు .

విజయవంతమైన వ్యక్తులు మంచి విద్యను పొందలేదు. కష్టపడి చదవకుండా మీరు విజయం సాధించగలరని దీని అర్థం కాదు! మీరు ఏ జ్ఞానాన్ని సంపాదించుకున్నారో అది జీవితంలో మీ కొక ఆయుధం. దానితో నీ జీవితాన్ని సుఖ వంతము నేసుకొ..పేదరికం నుండి ఐశ్వర్యానికి వెళ్ళవచ్చు, జీవితంలో చాలా వాటిని జీరో .నుంచే ప్రారంభించాలి!

వృద్ధాప్యంలో మీరు నాకు ఆర్థికంగా మద్దతు ఇస్తారని నేను ఆశించను, అలాగే మీ జీవితమంతా ఆర్థికంగా మద్దతు నేను ఇవ్వను. మీరు పెద్దయ్యాక నా మద్దతు బాధ్యత ముగుస్తుంది. ఆ తర్వాత, మీరు సైకిలు మీద ప్రయాణిస్తారా లేక కారులో ప్రయాణించాలా పేదవారుగా బ్రతకాలా లేక ధనవంతులుగా బ్రతకాలా నీ ఇష్టం.

మీరు మీ మాటలను గౌరవిస్తారు, కానీ ఇతరులు అలా ఉండాలని ఆశించకండి. మీరు ప్రజలకు మంచిగా ఉండవచ్చు, కానీ ప్రజలు మీకు మంచిగా ఉండాలని ఆశించవద్దు. మీరు దీన్ని అర్థం చేసుకోకపోతే, మీరు అనవసరమైన ఇబ్బందులకు గురవుతారు.

లక్కీ డ్రాలు లేదా లాటరీలను నమ్మవద్దు. అంటే ధనవంతులు కావాలంటే కష్టపడాల్సిందే! విజయాలకు రాచబాట కాని దగ్గరి బాట కాని ఉండదు. అందరు నడిచే దారిలో నడవకు నీ కంటూ ఒక మార్గాన్ని అన్వేషించుకో.

మనం కలిసి గడిపిన సమయాన్ని విలువైనదిగా భావిద్దాం... మరో జన్మ ఉంటుందో లేదో. అన్నీ ఈ జన్మ లోనే అనుభవిద్దాం. వచ్చే జన్మలో మళ్లీ కలుస్తామో లేదో తెలియదు.

సేకరణ: ఏ.బాబు

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యం!

- **ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్, మహానాడు: రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ పై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టీ స్టాల్, కలెక్టరేట్‌లో ఏర్పాటు



చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించారు. ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్య మంత్రి ముచ్చటించారు. మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, వడ్డీ లేని రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు, లాభసాటిగా నడపడానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరో సారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పునఃప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీనివల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మి గా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు.

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుతో 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సంపన్నుల చేతికి రూరల్ రోడ్లు!

- **ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపాటు**

సూర్యపేట, మహానాడు: కొరియా నుంచి వచ్చిన పొంగులేటి అన్నట్టుగానే మొదటి బాంబును గ్రామీణ ప్రజల గుండెల్లో దించారని.. రూరల్ ప్రాంత రోడ్లన్నీ సంపన్నులకు కట్టబెట్టే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోందని.. రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు విధానాలే పాటిస్తున్నారు తప్ప అభివృద్ధి గురించి ఆలోచన చేసే పరిస్థితి లేదని మాజీ మంత్రి, సూర్యపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్ ఇచ్చామని.. 60 ఏండ్ల నిర్లక్ష్యాన్ని ఎండగట్టి.. కేవలం పదేండ్లలో అద్భుత ప్రగతి సాదించిన ఘనత మా పార్టీదన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి వారి పై బాంబులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ మరోమారు తన విషబుద్ధిని ప్రదర్శించిందన్నారు. ఈ నిర్ణయంతో అన్ని రంగాల ప్రజలతో పాటు ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారబోతుందన్నారు. క్యాబినెట్ నిర్ణయం ప్రకారం ప్రైవేట్ కాంట్రాక్టర్లకు కట్టబెడితే ప్రజలపై మరింత భారం మోపినట్లయిద్దన్నారు. క్యాబినెట్ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని.. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. రాష్ట్రాన్ని దోచి సంపన్నులకు కట్టబెటాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను అడుగడుగునా ఎండగడతామన్నారు. ప్రజల బతుకుల్లో చీకటి నింపే దుర్మార్గ ఆలోచన చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తమ హయాంలోనే గ్రామాల నుండి పట్టణాలకు, పట్టణాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాలనుంచి రాజధానికి అనువైన కనెక్టింగ్ రోడ్లు వేశామన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే మూసీ దోపిడీ కుట్ర జరిగిందని.. ఇప్పుడు రోడ్ల పై పడ్డారని.. రోడ్ల లానే విద్యుత్ ని కూడా కార్పొరేట్ల చేతుల్లో పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆంధ్రా అభివృద్ధికి వరదలా కేంద్రం నిధులు

- **పార్టీలో చేరిన వారికి తగిన బాధ్యత ఉంటుంది**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి**

విజయవాడ, మహానాడు: ఆంధ్రా అభివృద్ధి కొరకు కేంద్రం నుంచి వరదల్లా నిధులు విడుదలవుతున్నాయని, ఆదివారం సుదినమని.. మన్ కీ బాత్ రోజునే ఇంత మంది పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని, బహుశా దేశ చరిత్రలో ఏ ప్రధాని కూడా ప్రజలతో సంభాషించడం నాకు తెలియదు... మోదీకి దేశం పైన ప్రేమ ఈ విధంగా ప్రజలకు చూపిస్తున్నారని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం వైసీపీ సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ మండల స్థాయి నాయకులు, పలువురు ఎస్సీ, బీసీ, మైనారిటీ లు పురందేశ్వరి సమక్షంలో ఆదివారం బీజేపీ కండువా కప్పుకున్నారు.

జెట్టి వీరయ్య, ఎర్రగా వెంకట్రావు, కల్లం వీరారెడ్డి, నక్కా శ్రీ నివాస్ రావు, షేక్ భాషా, రఫీ, మన్నంగి భాస్కర్ రావు, తెలగతోటి సత్యానందం, మోచర్ల ఏసోబు, జెట్టి కృష్ణ, టి.రత్నం తదితరులను పురందేశ్వరి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె ఏమన్నారంటే... బీజేపీలో 20 లక్షలకు పైగా సభ్యులుగా చేరారు. బీజేపీ దేశానికి సూపరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. ఆంధ్రా అభివృద్ధికి కేంద్రం అన్ని రకాల సహాయ సహకారులు అందిస్తోంది. అమరావతి నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన బడ్జెట్, రైల్వే లైన్,



పోలవరం ఇలా అన్ని విషయాల్లో కేంద్రం నుండి అద్భుత సహకారం అందుతోంది.

గత అయిదేళ్ళు వైసీపీ ప్రభుత్వం పంచాయతీల నిధులు దారి మళ్లించింది. గ్రామ సభలు పెట్టి గ్రామాల అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారం గురించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా చెప్పారు. ఈ రోజున చేరిన ప్రతి ఒక్కరికి తగిన బాధ్యత ఉంటుంది. అందరూ సమాజ హితం కోసం పనిచేయాలి. ఈ కార్యక్రమంలో పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024 ||




సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)కు చెందిన విద్యార్థినిలు దగ్గు దమ్ము ఆయాసంతో పొందుతున్న సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు.చికిత్స పొందుతున్న విద్యార్థులనులతో మాట్లాడారు.అస్వస్థతకు గురైన విద్యార్థినులకు అండగా నిలిచారు. మెరుగైన చికిత్సను అందిస్తానని భరోసా ను కల్పించారు. విద్యార్థినిలకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా డాక్టర్లను మంత్రి ఆదేశించారు.

## వచ్చే నెల 1నుంచి సెబీ కొత్త రూల్స్!



ముంబయి: వచ్చే నెల 1వ తేదీ నుంచి మ్యూచువల్ ఫండ్ కు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ జారీ చేసిన నూతన మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి. అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ (ఏఎంసీ) ఒక పాన్ ద్వారా యూనిట్లలో రూ. 15 లక్షలకు మించి చేపట్టే అన్ని లావాదేవీలు రెండు రోజుల్లోగా కంప్లయెన్స్ అధికారికి వెల్లడించవలసి ఉంటుంది. ఆయా లావాదేవీల వివరాలను రెండు పని దినాల్లోగా తెలపాలి.

## జనసేనలోకి ధర్మాన కుమారుడు?



శ్రీకాకుళం, మహానాడు: శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కుమారుడు జనసేనలోకి వెళ్లనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇటీవల ధర్మాన ప్రసాదరావు తెలుగుదేశం పార్టీ(టీడీపీ)లో చేరతారని ప్రచారం జరిగింది. అయితే అది పుకారు గానే మిగిలిపోయింది. కానీ ఇప్పుడు జనసేనలోకి ఆయన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు వెళ్తారని అంటున్నారు. ఇప్పటికే జనసేన కీలక నేతలతో రామ్ మనోహర్ చర్చలు జరిపినట్టు తెలుస్తోంది.



విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పి. నారాయణతో సమావేశమై, రాజధాని అమరావతికి సంబంధించి పలు అంశాలపై చర్చించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్. ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కె.భాస్కర్, పల్నాడు కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరబ్ గనేరా, తదితరులు పాల్గొన్నారు.



తూర్పు గోదావరి జిల్లా గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో గ్రామస్థులతో కలిసి క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ప్రముఖ సినీ నటుడు పార్థిబన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం సాయంత్రం మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది.

## ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న జన్వాడ రేవ్ పార్టీ లీలలు..



ఈ ఫోటోలో ఉన్నది ఎవరో చెప్పుకోండి చూద్దాం.. అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు..

**ఎవరీమె?**

తెలంగాణలో వేడి పుట్టిస్తున్న జన్వాడ ఫాంహౌస్‌లో రేవ్‌పార్టీ జరిగిందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో లీకయిన ఒక ఫొటో.. ఇప్పుడు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది. 'ఈ ఫొటో ఎవరిదో కనుక్కోండి చూద్దాం' అంటూ నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.



## టీడీపీకి, వైసీపీకి తేడా క్యాడర్, క్యారెక్టరే

● ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, మహానాడు: రాష్ట్రంలో అధికార తెలుగుదేశం పార్టీ(టీడీపీ), విపక్ష వైసీపీకి మధ్య తేడా క్యాడర్, క్యారెక్టరే నని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. కార్యకర్తలే కుటుంబంగా తెలుగుదేశం ఉంటే... క్రిమినల్స్ కార్యకర్తలు, నేతలుగా ఉన్న పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు. కార్యక్తరల గౌరవం పెంచే పార్టీగా తెలుగుదేశం, నాయకుడిగా చంద్రబాబు ఉంటే.. కుటుంబ గౌరవాన్ని దిగజార్చిన పార్టీగా వైసీపీ, నాయకుడిగా జగన్ చరిత్రహీనులుగా మిగిలిపోతున్నారన్నారు. కార్యకర్తల పరువునే కాకుండా.. సొంత తల్లి, చెల్లిని కూడా కోర్టుకీడ్చిన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని చురకలు వేశారు.


ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. చరవాణి ద్వారా పార్టీలో తన సభ్యత్వాన్ని జీవీ పునరుద్ధరించుకున్నారు. రూ.లక్ష చెల్లించి పార్టీలో క్రియాశీలక శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. పలువురు పార్టీ నాయకులకు పార్టీ సభ్యత్వాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడంతో సమాజంలో గౌరవాన్ని పెరుగుతుందన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా తీసుకొచ్చిన తొలి పార్టీగా కూడా తెలుగుదేశం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మాన్ కీ బాత్' దేశానికి వరం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



విజయవాడ, మహానాడు: 'మాన్ కీ బాత్' దేశానికి వరమని, క్రమం తప్పకుండా ప్రతి నెల చివరి ఆదివారం పీఎం మోడీ తన సందేశం మాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఇస్తున్నారని, ఇటువంటి కార్యక్రమం బహుశా ఎక్కడ ఏ దేశంలో జరగదని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఇక్కడి విలేఖర్లతో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా సమాజంలో నెలకొనే వివిధ రంగాల



అంశల సమస్యలపై, వాటి పరిష్కారం, సమాజంలో వస్తున్న రుగ్మతలు ఎదుర్కొనేలా మోడీ ప్రసంగం ఉంటుంది. రష్యా లో రామాయణ సంబంధించిన ప్రదర్శనలు జరుగున్నాయి.

సౌదీ అరేబియాలో మహా భారతం వారి భాషలో అనువదించారు. దేశం గర్వించదగ్గ మోడీ నాయకత్వం, ప్రపంచ దేశాలు మన వైపు చూస్తున్నాయన్నారు. ఆరేళ్ళకు ఒకసారి పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ జరుగుతుంది.. కార్యకర్తల కృషి వల్ల 20 లక్షల సభ్యత్వం నమోదు అయిందని ఆమె తెలిపారు. కాగా, 39వ డివిజన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, నూతలపాటి బాలకోటేశ్వర రావు విజయవాడ 39 వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర, పార్టీ మండల అధ్యక్షుడు పచ్చిపులుసు శివ ప్రసాద్, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి గన్నవరం శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కొత్తమాసు పిచ్చయ్య, విస్సంశెట్టి శ్రీనివాస్, బీవీ శ్రీనివాస్, గోవర్ధన్, రాజు, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల రూపురేఖలు మార్చేలా కూటమి పాలన

- మాజీ ఎమ్మెల్యే రావి



గుడ్లవల్లేరు, మహానాడు: ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని, గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు అన్నారు. మండలంలోని వడ్లమన్నాడు, రెడ్డిపాలెం, గాదెపూడి, ఉలవలపూడి, వేమవరం గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమాల్లో కూటమి పార్టీల నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పాల్గొని, రూ.69.02 లక్షలతో నిర్మించే సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, పొట్లూరి రవి, అడుసుమిల్లి రామ్మోహన్రావు, కొడాలి రామరాజు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పల్లెల్లో ప్రగతికి కూటమి అధిక ప్రాధాన్యం


- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు: పల్లెల్లో ప్రగతికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షోభంలో సైతం నిధుల వరద కురిపించి వచ్చే సంక్రాంతిని అభివృద్ధి సంక్రాంతిగా జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా దొనకొండ మండలంలోని పోలేపల్లి, దొంకొండ టౌన్ లోని శివాజినగర్, వబ్బపురం, దొండపాడు గ్రామాలలో ఆదివారం అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె భూమి పూజ చేసి, మాట్లాడారు.

దర్శి నియోజకవర్గం అభివృద్ధికి 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రికి, ఇందుకు సహకరించిన జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్క రోడ్డు గుంత కూడా పూడ్చకుండా అభివృద్ధిని గాలికి వదిలేశారని, ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల్లో కూరికి పోయే విధంగా దోచుకున్నారని లక్ష్మి విమర్శించారు. టీడీపీ యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నియోజక వర్గ బీసీ సంఘం అధ్యక్షుడు మోడీ వెంకటేశ్వర్లు ఉన్నారు.





ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఇతర నాయకులు



వరంగల్: ములుగు రోడ్డు వద్ద నిర్మాణం కోసం చెప్పట్టిన తవ్వకాల్లో బయటపడ్డ పురాతన రాతి విగ్రహాలు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ కార్నర్ పెట్రోల్ బంక్ వెనకాల పూజలు చేస్తున్న స్థానికులు.




రాజు పాకాల నివాసం వద్ద ముందస్తు అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నేతలు. ఎమ్మెల్యేలు బాల్క సుమన్, కేపీ వివేకానంద గౌడ్ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి శంబిపూర్ రాజ్ సహా ఇతర నేతలు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

చేర్యాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థానాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం ఒగ్గు పూజారులు, వేదపండితులు మంత్రిగారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.
మంత్రి సురేఖ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఆలయ అధికారులు మంత్రి కి స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం చేశారు.



క్రోసూరు మండలం, పీసపాడు గ్రామంలో ఆదివారం ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్.

జనం గుండె చప్పుడు
# మహానాడు
07
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024 ||

చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) కల్యాణ మండపానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానం, దాతల సహకారంతో 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.50 కోట్ల నిధులతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి అవినీతి మంత్రి గడిచిన అయిదేళ్లుగా ప్రజల సమస్యలు గాలికొదిలేశారని, తెచ్చిన అభివృద్ధి పనులను ఒక్కటి కూడా ముందుకు తీసుకెళ్లలేకపోయారన్నారు. దానివల్ల చిలకలూరిపేట



నియోజకవర్గ ప్రజలు చాలా నష్టపోయారన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన భార్యాభర్తలు!

### ఆదుకున్న మంత్రి పార్ధ సారధి

**నూజివీడు, మహానాడు:** నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండా రామారావు, ప్రశాంతి దంపతులు తమ పశువులను నీటి కోసం శనివారం చెరువులోకి దించి, వాటి కోసం వారూ చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి సంఘటన పట్ల తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వ్యక్తిగత సిబ్బందిని, ప్రభుత్వ యంత్రాంగాన్ని, పోలీస్ సిబ్బందిని పార్టీ నాయకులను సంఘటన స్థలానికి వెళ్ళి తక్షణమే సహాయక చర్యలు చేపట్టమని మంత్రి ఆదేశించారు. తన కార్యాలయం ప్రత్యేక అధికారి ప్రకాశరావు తో పాటు తెలుగు దేశం పార్టీ నాయుకులు, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగడి కృష్ణ తదితరులను వెంటనే సంఘటన స్థలానికి పంపించి మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందే సహాయం త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఏడుగురు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాళ్ళ బదిలీ

**అమరావతి, మహానాడు:** ఏపీలో ఏడుగురు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాళ్ళు, జీజీహెచ్ సూపరింటెండెంట్లు బదిలీ అయ్యారు. రెండో దశలో మంజూరైన నాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రత్యామ్నాయ మార్గాల్లో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, టీచింగ్ ఆసుపత్రుల సూపరింటెండెంట్లను బదిలీ చేయాలని నిర్ణయించింది. మార్కాపురం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజమన్నార్ (అనాటమి)ను నెల్లూరు ఏసీఎస్ఆర్ జీఎంసీ ప్రిన్సిపల్ గా బదిలీ చేసింది. అలాగే, పులివెందుల వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి(ఎస్పీఎం)ని నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ గా, మదనపల్లి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.జమున(ఎనస్థీయాలజీ)ను ఒంగోలు జీజీహెచ్ సూపరింటెండెంట్ గా, మదనపల్లి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజు (పీడియాట్రిక్స్) ను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బదిలీ చేసింది.

## పల్నాడులో రోడ్డు ప్రమాదం

### - డాన్స్ మాస్టర్ జానీ సాయం




**పిడుగురాళ్ల, మహానాడు:** పిడుగురాళ్ల మండలం, బ్రాహ్మణపల్లి సమీపంలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. టూవీలర్ కిందపడి ఓ వ్యక్తిగాయాల పాలయ్యాడు. హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్తున్న డాన్స్ మాస్టర్ జానీ క్షతగాత్రుని ఆదుకున్నారు. 108 ఫోన్ చేసి, దగ్గరుండి అతనిని ఆస్పత్రికి తరలించారు.



## ఈక్వినెక్స్ డాటా సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్

- సంస్థ ప్రతినిధులతో భేటీ...
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానం

**శాన్ ఫ్రాన్సిస్కో (యుఎస్ఎ),మహానాడు:**
శాన్ ఫ్రాన్సిస్కోలోని ప్రపంచ ప్రఖ్యాత డాటా సేవల సంస్థ ఈక్వినెక్స్ డాటా సెంటర్ కేంద్ర కార్యాలయాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా తమ కంపెనీ అందిస్తున్న డాటా సేవలు, కార్యకలాపాలను సంస్థ గ్లోబల్ ఎండి కౌశిక్ జోషి, సీనియర్ స్ట్రాటజిక్ సేల్స్ ఇంజనీర్



రాబర్ట్ ఎలెన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లోకేష్ కు వివరించారు. ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన, సురక్షితమైన డాటా సేవలను అందిస్తున్న సంస్థగా ఈక్వినెక్స్ కు పేరుందని తెలిపారు.

తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 260కి పైగా ఇంటర్నేషనల్ బిజినెస్ ఎక్స్చేంజి డాటాసెంటర్ల నెట్ వర్క్ కలిగి ఉన్నామని చెప్పారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో డాటాసెంటర్ ఏర్పాటుకు గల అనుకూలతలను వివరించారు. ఇటీవల ఏపీ ప్రభుత్వం ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీలో పవర్ సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలతోపాటు మెరుగైన ప్రోత్సాహకాలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారని చెప్పారు. భారత్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొని ఉన్న ఆంధ్రప్రదేశ్ లో డాటా సెంటర్ ఏర్పాటుచేయాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు.

ఈక్వినెక్స్ ముందుకు వస్తే తాము అన్నివిధాలా సహాయ, సహకారాలు అందజేస్తామని చెప్పారు.







## నేర్పు, ఓర్పు దినకర్ సొంతం.. '20 సూత్రాలు'కు అర్హుడు!

- అభినందన సభలో వక్తలు

**ఒంగోలు, మహానాడు:**
భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నేత లంకా దినకర్‌కు నేర్పు, ఓర్పు ఉందని, 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ పదవికి అర్హుడని పలువురు వక్తలు ప్రశంసించారు. ఒంగోలులో ఆదివారం అభినందన సభ జరిగింది. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని, మాట్లాడారు. బీజేపీ పెద్దలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో లంకా దినకర్ కు 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ గా అవకాశం కల్పించారని, దాదాపు అన్ని కీలక శాఖల సమన్వయంతో బాధ్యతలు నిర్వహించే శక్తి ఆయనకు ఉందని డాక్టర్ కె శ్రీమన్నారాయణ అన్నారు. న్యాయవాది నాగిశెట్టి మోహన్ దాస్ మాట్లాడుతూ వివిధ అంశాలపైన పూర్తి లోతైన అవగాహనతో విశ్లేషించే సత్తా లంకా దినకర్ సొంతం. కూటమి పార్టీల అంచనాలను అయిన అందుకోగలిగే శక్తి ఉంది.

ఆడిటర్ సి.రాజేష్ మాట్లాడుతూ అపారమైన ఆర్థిక, సామాజిక, రాజకీయ విషయాలపైన దినకర్‌కి ఉన్న విజ్ఞానం 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ బాధ్యత నిర్వహణలో ఉపయోగపడ తాయి. క్విస్ విద్యాసంస్థల అధినేత ఎన్.కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ప్రధాని మోడీ సంకల్పం వికసిత భారత్, ముఖ్యమంత్రి వికసిత్ ఆంధ్ర సాధనకు లంకా దినకర్ కృషి చేస్తారని భావిస్తున్నా... ప్రముఖ వ్యాపారవేత్తలు శిద్ద హనుమంత రావు, కంది రవి శంకర్ మాట్లాడుతూ ఏ బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వహించే నైజం లంకా దినకర్ ది. జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రియాజ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో లంకా దినకర్ కీలక భాధ్యతలు నిర్వహించగలరని ఆశిస్తున్నాను. ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షుడు పి.శివారెడ్డి మాట్లాడుతూ దినకర్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తారనే నమ్మకం నాకుంది.

కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు జయశేఖర్, కంచర్ల హనుమంత రావు, పిఎస్ఎం ప్రసాద్, ప్రముఖ లాయర్లు అడుసుమల్లి రామయ్య, శివరాం ప్రసాద్, బొడ్డు రామలింగం, సమాజ సేవకుడు కోల మధు, ప్రముఖ వ్యాపారవేత్తలు, టీడీపీ నగర అధ్యక్షుడు కొటారి నాగేశ్వర రావు, బీజేపీ నగర అధ్యక్షుడు యోగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాస రావు, టీడీపీ మహిళ నాయకురాళ్లు అనంతమ్మ, ఆర్ల వెంకటరత్నం, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## దేశంలో మరే రాష్ట్రానికి లేని కనెక్టివిటీ ఆంధ్రప్రదేశ్ సొంతం!

- పెట్టుబడులకు అన్నివిధాలా అనువైన వాతావరణం ఉంది
- అమెరికా పారిశ్రామికవేత్తలకు మంత్రి నారా లోకేష్ ఆహ్వానం

**శాన్‌ఫ్రాన్సిస్కో:** ఆంధ్రప్రదేశ్‌కు దేశంలో మరే రాష్ట్రానికి లేనివిధంగా జల, రోడ్డు, వాయు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి, సుమారు వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతానికి రోడ్డు కనెక్టివిటీ అనుసంధానమై ఉంది, భారత్‌లో ప్రస్తుతం పెట్టుబడిదారులకు అన్నివిధాలా అనువైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాన్ ఫ్రాన్సిస్కోలో డ్రాప్ బాక్స్ కో ఫౌండర్ సుజయ్ జస్వా నివాసంలో పలువురు పారిశ్రామిక వేత్తలతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. అమరావతి రాజధాని పరిసరాల్లో ప్రభుత్వరంగంలో 3బిలియన్ డాలర్లు, ప్రైవేటు రంగంలో 4.5బిలియన్ డాలర్లతో వివిధ నిర్మాణాలు, అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. వీటికితోడుగా రాష్ట్రంలోని మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ, మూలపేట ప్రాంతాల్లో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్‌పోర్టులు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు.

ఏడాదిన్నరలో పూర్తికానున్న భోగాపురం అంతర్జాతీయ విమానా



శ్రయం ద్వారా పెద్దఎత్తున ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయని అన్నారు. అమరావతిలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం, రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఎఐ సంస్థలకు అవసరమైన మ్యాన్ పవర్ అందుబాటులో ఉంటుంది. అన్నివిధాలా అనుకూల వాతావరణం కలిగిన ఎపిలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో క్లారిటీ



ఎఐ సిటిఓ నిశ్చల్ నాదముని, గ్రీన్ ఓక్స్ ఫౌండర్ నెయిల్ మెహతా, జడ్విఐ ప్లేసర్ ఎఐ సంస్థకు చెందిన నోయెమ్ బెన్, ఆర్బి ఎఐ ప్రతినిధి బెల్లా లియు, జెట్ సింథసిస్ సంస్థ ప్రతినిధి రియో షిమా, పారిశ్రామిక వేత్తలు థామస్ ప్యుయాగ్, ఎలెన్ జస్వా, అనిమేష్ కొరటాల, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందసభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్

- సరైన ప్రతిపాదనలతో వస్తే వెనువెంటనే అనుమతులు, ప్రోత్సాహకాలు
- బోసన్ మోటార్స్ ఇంటిలిజెంట్ లైట్ ఎలక్ట్రికల్ వెహికల్‌ను ఆవిష్కరించిన మంత్రి లోకేష్

**శాన్ ఫ్రాన్సిస్కో,(మహానాడు):**
ఫాల్కన్ ఎక్స్ అనుబంధ సంస్థ బోసన్ మోటార్స్ రూపొందించిన ఇంటిలిజెంట్ ఎలక్ట్రికల్ లైట్ యుటిలిటీ వెహికల్ డ్రైవర్ లెస్ క్యాబిన్ ట్రక్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. శాన్ జోస్ మేయర్ మట్ మహన్, మిల్పిటాస్ మేయర్ కార్మెన్




మోంటనోలతో కలిసి ఆవిష్కరించారు. శాన్ ఫ్రాన్సిస్కోలోని సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో జెండా ఊపి నూతన వాహనాన్ని అమెరికా మార్కెట్ లోకి విడుదల చేశారు. ఏపీలో పురుడు పోసుకున్న బోసన్ మోటార్స్ అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆనందంగా ఉందని లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బోసన్ సంస్థ కార్యాలయంలో పలువురు పారిశ్రామిక వేత్తలు మంత్రి లోకేష్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ సంస్థ కార్యకలాపాల విస్తరణకు సంబంధించి ఆన్ వ్యూ సొల్యూషన్స్




ప్రతినిధి జోయల్ మంత్రి లోకేష్‌కు వివరించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ సొల్యూషన్స్ కు సంబంధించి రూపొందించిన డెమోను ప్రదర్శించారు. తర్వాత ఫాల్కన్ ఎక్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి తమసంస్థ సిరిస్ ఎ స్టార్టప్ లతో వివిధ రంగాల్లో ఆవిర్కరణలకు సిద్ధంగా ఉన్న పోర్ట్ ఫోలియోలను వివరించారు.

అనంతరం డిజిసెర్ట్ సీఈవో అమిత్ సిన్హా మంత్రి లోకేష్ ను కలిసి తమ సంస్థ కార్యకలాపాలను తెలిపారు. డిజిటల్ సర్టిఫికేషన్, భద్రతలకు సంబంధించి డిజిసెర్ట్ సురక్షితమైన ఆన్ లైన్ ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆయా సంస్థల అనుబంధ యూనిట్లను ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుచేయాలని కోరారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో విధానం ద్వారా వెనువెంటనే అనుమతులతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని తెలిపారు. ఏపీ సీఎం, విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతృత్వాన ఎపిలో పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్ ఏర్పాటు చేశామని లోకేష్ పేర్కొన్నారు.

## 73 మంది మత్స్యకార విద్యార్థులకు వైద్య పరీక్షలు

- సేవలు అందించి వివిధ కళాశాలల వలంటీర్లు

**విశాఖపట్నం, మహానాడు:**
నగరంలోని విశాలాక్షినగర్‌లోని బీవీకే కళాశాలకు చెందిన పారా మెడికల్స్ అండ్ అల్లైడ్ సైన్సెస్ విభాగం వారు 73 మంది మత్స్యకార విద్యార్థినివిద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ(వైఎఫ్ఎస్) స్థానిక శాఖ






సహకారంతో ఆదివారం బీచ్ రోడ్డులోని శ్రీ శాంతి ఆశ్రమం ఆవరణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలో వివిధ కళాశాలలకు చెందిన 34 మంది వలంటీర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని, తమ సేవలను అందించారు.

**దియా పెయింటింగ్:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి ప్రమిదలకు వివిధ రంగులు అలకరించే కార్యక్రమాన్ని యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ(వైఎఫ్ఎస్) స్థానిక శాఖ ఆదివారం నిర్వహించింది. లాసన్స్ బే బీచ్ పార్కు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన 46 మంది వలంటీర్లు పాల్గొని, ప్రమిదలకు రంగులు దిద్దారు. ఈ ప్రమిదలను దీపావళి శుభ సందర్భంగా పేద విద్యార్థులకు పంపిణీ చేస్తామని వైఎఫ్ఎస్ విశాఖపట్నం జిల్లా కో ఆర్డినేటర్ గున్న యోగచంద్ర వివేక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ కొన్నేళ్ళ నుంచి కొనసాగిస్తోందని చెప్పారు.



## అమెరికాలోనూ మంత్రి నారా లోకేష్‌కు అభిమానుల తాకిడి!

- ఓ వైపు ఇన్వెస్టర్స్‌తో వరుస భేటీలు...
- మరో వైపు పార్టీ కేడర్‌తో ఫోటోలు

**శాన్ ఫ్రాన్సిస్కో, (మహానాడు):**
పెట్టుబడుల సాధన కోసం అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌కు అక్కడ కూడా అభిమానుల తాకిడి తప్పలేదు. శాన్ ఫ్రాన్సిస్కోలో ఒకవైపు పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలతో క్షణం తీరికలేకుండా బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు తమను కలిసేందుకు వచ్చిన అభిమానులను నిరాశపర్చకుండా ఫోటోలు దిగారు. శాన్ ఫ్రాన్సిస్కోలో మంత్రి బసచేసిన ఫోర్ సీజన్స్ హెూటల్ వద్దకు వచ్చిన సుమారు 200 మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులతో ఫోటోలు దిగిన లోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించి వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు.




ఇదిలావుండగా రెండో రోజు మంత్రి లోకేష్ పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. గూగుల్ సీటీవో ప్రభాకర్ రాఘవన్, జనరల్ అటమిక్స్ సీఈవో డాక్టర్ వివేక్ లాల్, నియోట్రైబ్ వెంచర్స్ ఫౌండర్ కిట్టూ కొల్లూరి, జనరల్ కేటలిస్ట్స్ ఎం.డి నీరజ్ అరోరా, ఐ స్పేస్ ప్రెసిడెంట్ రాజేష్ కొత్తపల్లి, సీఎఫ్‌వో ప్రసాద్ పాపుదేసి, గూగుల్ మాజీ అధికారి సారిన్ సువర్ణ, స్మియోటా కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ వన్ టు వన్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో కొత్తగా తెచ్చిన పారిశ్రామిక పాలసీలు, ప్రోత్సాహకాలను మంత్రి లోకేష్ వారికి వివరించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 28, అక్టోబర్ 2024 ||



## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 46వ చిత్రం

# రణమండల

స్టార్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ నిర్మాణ సారథ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై పీ ఎమ్ ఎఫ్ – 46వ చిత్రానికి సన్నాహాలు మొదలైయ్యాయి. భారీ యాక్షన్ డివోషనల్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కనుంది. హనుమంతుని నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రంలో వీ ఎఫ్ ఎక్స్, యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు కీలకంగా ఉండనున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన, ఆదోని రణమండల దేవాలయంలో అట్టహాసంగా జరిగింది. రణమండల ఆంజనేయుని సన్నిథానంలో వేద పండితుల ఆశీర్వచనాలతో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ గారు సమక్షంలో రణమండల చిత్రం టైటిల్ ఎనౌన్స్ మెంట్ తో పాటు, ఫస్ట్ లుక్ కూడా విడుదలైంది. రణమండల ఆంజనేయని దేవాలయ క్షేత్ర నామాన్నే ఈ చిత్రానికి టైటిల్ గా పెట్టడం విశేషం. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు తర్వలోనే అధికారికంగా విడుదలవుతాయి. టైటిల్ ఎనౌన్స్ మెంట్ సందర్భంగా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ తన స్వస్థలం ఆదోనిలో సినిమాలు షూటింగ్ చేయాలనే ఎప్పటినుంచో సన్నాహాలు చేస్తున్నప్పటికీ సరైన సమయం, కథ కోసం ఇన్నాళ్లు వెయిట్ చేయాల్సి వచ్చిందని, అయితే రణమండల కథ 2022 నుంచే సిద్ధం చేస్తున్నామని, పూర్తిగా ఆదోని పరిసర ప్రాంతాల్లోనే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జరుగుతుందని చెప్పారు. అలానే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు వివరాలతో పాటు, టెక్నీషయన్ల వివరాలు త్వరలోనే అఫీషయల్ గా ఎనౌన్స్ మెంట్ చేస్తామని తెలిపారు. రణమండల ఆంజనేయని సన్నిధిలో రణమండల టైటిల్ ఎనౌన్స్ మెంట్ జరగడం తనకు చాలా ఆనందాన్ని ఇచ్చిందని, నవంబర్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి రానున్న పీ ఎమ్ ఎఫ్ 47వ చిత్రాన్ని కూడా ఆదోనిలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభించి, పరిసర ప్రాంతాల్లోనే షూటింగ్ నిర్వహించే విధంగా సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిపారు.




## 'మజాకా'లో రీతూ వర్మ

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తాసహ నిర్మాత. ఈ మాస్ ఎక్స్‌ప్లోజివ్ ఎంటర్‌టైనర్ షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. 20 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో యాక్షన్ బ్లాక్స్ తో పాటు ప్రధాన తారాగణంపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. తాజాగా మజాకా మేకర్స్ ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తోంది. సందీప్ కిషన్- రీతూ వర్మల హ్యూమరస్ అనౌన్స్మెంట్ వీడియో ఆకట్టుకుంది. సందీప్, రీతూ వర్మల మధ్య లైట్ హార్టెడ్ మూమెంట్స్ ని చూస్తోంది. రీతు పెళ్లి దుస్తులలో అందంగా కనిపించింది. సందీప్ కిషన్, రీతూ వర్మ తమ డైనమిక్ తమ డైనమిక్ పెర్ఫార్మెన్స్‌లతో అన్ లిమిటెడ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించబోతున్నారు.





## సాయిదుర్గతేజ్18 మ్యూజిక్ డైరెక్టర్‌గా సెన్సేషనల్ కంపోజర్ -బి. అజనీష్ లోక్‌నాథ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చసాయిదుర్గతేజ్18 చేస్తున్నారు. డెబ్యూటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన "ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్ ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది. ఆర్కాడీ వరల్డ్ లోకి ఈ స్నీక్ పీక్ చాలా క్యురియాసిటీ క్రియేట్ చేసింది. మేకర్స్ లేటెస్ట్ గా మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ బి. అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందించనున్నారు. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమా కోసం మాస్ ఫీస్ట్ ఆల్బంని కంపోజ్ చేయబోతున్నారు.

## ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే 'అమరన్'

ప్రిన్స్ శివకార్తికేయన్ మల్టీలింగ్వల్ బయోగ్రాఫికల్ యాక్షన్ మూవీ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, R.మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. సాయి పల్లవి ఫిమేల్ లీడ్ గా నటిస్తున్నారు. దీపావళికి అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ చీఫ్ గెస్ట్ గా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. మీ అందరి ప్రేమకి థాంక్యూ. మిమ్మల్ని మళ్ళీ ఇలా మీట్ అవ్వడం చాలా హ్యాపీగా ఉంది. నేనెప్పుడూ ఇక్కడికి వచ్చినా మీరు చూపించే లవ్ చాలా స్పెషల్. అందుకే మా టీం ఈసారి ఇలాంటి స్పెషల్ మూవీ తో వస్తున్నాం. ఇదొక రియల్ హీరో స్టోరీ. మేజర్ ముకుంద్ వరదరాజన్, ఇందు రెబెకా ట్రూ స్టోరీ. అమరన్ ఒక సోల్జర్.. లవ్ డ్యూటీ ఫ్యామిలీ ఎలా ఉంటుందో డైరెక్టర్ రాజకుమార్ అద్భుతంగా చూపించారు. ఈ సినిమాలో నేను మేజర్ ముకుంద్ రోల్ చేశాను. ఇందుగా సాయి పల్లవి నటించింది. సాయి పల్లవి గారు ఎంత మంచి పెర్ఫార్మర్ అందరికీ తెలుసు. ఇందులో అద్భుతంగా చేశారు. ఈ సినిమాకి జీవి ప్రకాష్ గారు ఇంటెన్స్ మ్యూజిక్ ఇచ్చారు. కమల్ హసన్ గారు సినిమాని నిర్మిం చద్మ ఈ సినిమాని మరింత స్పెషల్ గా మార్చింది. ఈ సినిమాలో నన్ను పార్ట్ చేసిన కమల్ హాసన్ గారికి థాంక్యూ సో మచ్ తెలుగులో రిలీజ్



చేస్తున్న సుధాకర్ రెడ్డి గారికి థాంక్యూ సో మచ్. మై స్పెషల్ విషెస్ టు నితిన్ బ్రదర్. ఈ సినిమాలో యాక్షన్ తో పాటు ఈక్వల్యీ లవ్ ఎమోషన్ ఉంది. అక్టోబర్ 31 దీపావళి రోజున అందరూ థియేటర్స్ కి రండి. ఈ సినిమా చాలా స్పెషల్ మూవీ.

## ఓటిటిలో ట్రెండింగ్‌లో పైలం పిలగా

అటు ప్రేక్షకుల నుండి ఇటు విమర్శకుల నుండి ప్రశంశలు దక్కించుకొని డీసెంట్ సక్సెస్ పొందిన 'పైలం పిలగా' సినిమాకు ఇప్పుడు ఓ టి టి లో కూడా విశేష స్పందన దక్కుతోంది. అక్టోబర్ 10 నుండి ఈటీవి విన్ ద్వారా స్ట్రీమింగ్ అవుతోన్న ఈ సినిమా, ఓ టి టి లో వచ్చే క్రైమ్, హారర్, అడల్ట్ కంటెంట్ కి భిన్నంగా పిల్లలు, పెద్దలు ఫామిలీ అంతా కలిసి కూర్చొని చూసే నీట్ అండ్ క్లీన్ కామెడీ ఎంటర్టైనర్ కావడంతో ఇప్పుడు ట్రెండింగ్లో ఉంది. మెలోడియస్ పాటలు, ఆకట్టుకునే డైలాగ్స్ ఈ సినిమాకు ప్లస్ అయ్యాయి. ఈ సినిమా కథ గురించి చెప్పుకోవాలంటే.....తను పుట్టి పెరిగిన ఊళ్లోనే పెద్ద బిజినెస్ స్టార్ట్ చేసి అంబాని లా ఎదగాలనుకునే ఒక పల్లెటూరి యువకుడి కథ. తన ప్రయాణంలో ఎదుర్కొన్న ఇబ్బందులు ముఖ్యంగా ప్రభుత్వ అనుమతుల విషయంలో బ్యూరోక్రసీలో ఉండే రూల్స్ , ప్రభుత్వ అధికారుల అలసత్వం, అవినీతి వల్ల విలువైన సమయాన్ని, డబ్బును ఒక దశలో ప్రేమించిన వాళ్ళు కూడా దూరమై చివరకు తన కుటుంబం, తన ఊరు బాగు కోసం ఎలాంటి నిర్ణయం తీసుకున్నాడు అనేదే ఈ సినిమా. పల్లెలు, ప్రకృతి, పర్యావరణం, వ్యవసాయం, ఉపాధి, వలసలు, ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వం, లంచగొండితనం వంటి లోతైన అంశాలను సైతం హాస్యభరితంగా వ్యంగంగా మలచడంతో పాటు సెకండ్ హాఫ్ అంత ఒక మంచి మ్యూజికల్ నరేషన్లో భావోద్వేగాలు పండడం, ఊహించని క్లైమాక్స్ తో సినిమా మొదటి సీన్ నుండి చివరి సీన్ వరకు స్కిప్ చేయకుండా జనాలను స్క్రీన్ ముందు కూర్చోబెడుతుంది.





## బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్‌లో సంయుక్త

వరుస సక్సెస్ లతో టాలీవుడ్ లో దూసుకెళ్తోన్న హీరోయిన్ సంయుక్త సేవా కార్యక్రమాల్లో ముందుంటూ అందరి మనసులు గెల్చుకుంటోంది. బాలకృష్ణ ఆధ్వర్యంలోని బసవతారకం ఆస్పత్రి నిర్వహించిన బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ ప్రోగ్రాంలో సంయుక్త పాల్గొంది. బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ కోసం ప్రచారం చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సంయుక్త పేర్కొంది. ఈ కార్యక్రమంలో హీరోయిన్ మీనాక్షి చౌదరి కూడా పాల్గొంది. పలువురు బసవతారకం ఆస్పత్రి వైద్యులతో కలిసి సంయుక్త బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ పై మాట్లాడింది. ఈ ఫొటోస్ ను తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా షేర్ చేసింది సంయుక్త. ఈ కార్యక్రమం గురించి సంయుక్త స్పందిస్తూ – బసవతారకం ఆస్పత్రి బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ వాకథాన్ లో పాల్గొనడం సంతోషంగా ఉంది. బ్రెస్ట్ క్యాన్సర్ పై పోరాటంలో మనమంతా ముందుకురావాలి. ఈ ఏడాది బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ తీసుకురావాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ముందుగానే బ్రెస్ట్ క్యాన్సర్ ను డిటెక్ట్ చేస్తే చికిత్సతో నయం చేయడానికి వీలు ఉంటుంది. మనమంతా ఈ అవేర్ నెస్ లో భాగమవుదాం అని చెప్పింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144